శ్రీరస్తు:

జయవర్ధనుడు

కృతికర్త:

చిలుకూరి లక్ష్మీపతిశాస్త్రి

వెల: 14 అణాలు

ఇందలి ద్వితీయముద్రణాదిసర్వాధికారములు
గ్రంథకర్తవే.

వలయువారు:—

చిలుకూరి లక్ష్మీపతిశాస్త్రి, మార్కండపాడు.
చాగల్లుపోష్టు,
పశ్చిమగోదావరిజిల్లా.

1949 — ప్రతులు, 500.

పబ్లిషరు:

బులుసు వెంకటశాస్త్రి. ప్రొప్రైటర్సు
శ్రీశారదాముద్రణాలయము, భట్నవిల్లి. అమలాపురంతా॥

శ్రీగురుమూర్తయే నమః.

బ్రహ్మశ్రీ చిలుకూరి లక్ష్మీపతిశాస్త్రిగారిచే రచియింపఁబడిన "జయవర్ధనుఁడు" అను పద్యకావ్య మామూలాగ్రముగాఁ జదివి యానందించితిని. ఇందలి యితివృత్తము కల్పితమయ్యుఁ బురాణగాథ వలెఁ గన్పట్టుటయే కాక కవితాపద్ధతియందు నవీనరీతు లున్నను బ్రాయికముగాఁ బ్రాచీనమహాకవులరీతులే కనఁబడును. శాస్త్రిగారి సంస్కృతాంధ్రభాషల నొనర్చిన పరిశ్రమవిశేష మడుగడుగునఁ దోచుచున్నది. భాషాశుద్ధియు, రససిద్ధియు సర్వత్ర యేకాకారముగా మెఱయఁ గూర్పు నేర్పుగల యీ యువక కవిమణి యింతటితో లేఖిని నాఁపక మేల్తరము లైన కావ్యకుసుమమాలికల నింకను రచించి యాంధ్రశారద నలంకరించి యాయమ్మ యాశీర్వచనముల నిత్యాభివృద్ధి నొందుగాక! యని యాశించుచున్నాను.

ఇట్లు,
"విద్వత్కవిశేఖర,
కవితాభూషణ"
వెంపరాల సూర్యనారాయణశాస్త్రి.

అమలాపురం
20–7–49

హృదయము.

సాధారణముగాఁ గవి తన కావ్యమునకుఁ బేరు పెట్టుటలోనే యొక క్రొత్తదనము కనఁబఱచును. పేరునుబట్టి "యీ జయవర్ధనకృతి" నూతనకల్పనామనోజ్ఞ మైనది. ధోరణినిబట్టి ప్రాక్తనప్రబంధపుఁదీరు గలది. ఇందలి కవిత్వ మొకప్రవాహమువలెఁ బోవుచు మన తెలుఁగు ప్రబంధముల వర్ణనాదుల ఛాయలు నడుమ నడుమ ఘట్టములై తలఁపులకుఁ దగులును. సంగీతకళలోఁ గూడ నీకవిగారికి పేర్మి–కూర్మి కలదన్నట్లు తృతీయాశ్వాసము మూదలించును. అమాంతము–హేమించేసి–

ముస్తాబు. ఈ మొదలగు వాడుకలు కవిగారి స్వతంత్రతను సూచించుచున్నవి. కథ రుచిరముగా కవిత్వము కథ కనుగుణముగా నుండఁజూచి యీ కావ్య మిట్లు తెనుఁగువారి కిచ్చిన శ్రీశాస్త్రిగారిని మనసార నమస్కరించుచున్నాను.

రాజమండ్రి ౪-౭-౧౯౪౯

మధునాపంతుల సత్యనారాయణశాస్త్రి,
అధ్యాపకులు
వీరేశలింగోన్నతపాఠశాల.

శ్రీరస్తు.

మనవి.

ఆర్యులారా!

ఈ జయవర్ధనకృతి నాకవితావల్లరిఁబూచిన తొలికుసుమము. దీని రచనాపద్ధతులను గూర్చి నే చెప్పికొనఁతగినంత విశేషము లేవియు లేవని యెఱుంగుదును. చెప్పదలంచుకొనను లేదు. దీన ప్రప్రథమప్రయత్నకృతం బగుట కొన్ని దోసంగు లేర్పడినవి. వాటి నెల్ల శ్రమ యని తలపోయక "కవితాభూషణ, విద్వత్కవిశేఖర" బ్రహ్మశ్రీ వెంపరాల సూర్యనారాయణశాస్త్రిగారు పరిష్కరించి చూపిరి. అయినను ముద్రణాదిదోషములు కొన్ని దిగజారినవి. అరసున్నలు బుద్ధిపూర్వకముగ విడచిపుచ్చితిని. అఖండయతుల కొన్ని వాడితిని. దీనిని పెద్దలు క్షమించుకుందురుగాక! ఈవిషయములో నాయందమితాదరముజూపిన శ్రీశాస్త్రిగారికిన్ని, నాయీ గ్రంథమందలి తమయభిప్రాయ మొసంగిన శ్రీ మధునాపంతుల సత్యనారాయణశాస్త్రి గారికిన్ని నా కృతజ్ఞతాపూర్వకవందనశతంబుల నర్పించుచున్నాను.

ఇట్లు, గ్రంథకర్త.

ఇష్టదేవతా ప్రార్థన.

శా. శ్రీ రమ్యంబగు వక్షమందెసఁగ నా శేషాహి శయ్యావిధం
బౌ రాత్రింకరుఁడు న్దివాకరుఁడు నేత్రాభ న్దలిర్పంగ నా
క్షీరాంభోనిధి పవ్వళించుతలమై చెన్నొందు వెన్నుండు స
ద్ధారాళంబగు కూర్మి స్వర్గతుని మాతండ్రి న్కటాక్షించుతన్. 1.

మ. గణనాథుండు సమస్తకార్యచయవిఘ్నఘ్నుండు విద్యాదుల
న్గణనీయుండు నుమాసతీప్రియమున. కంజాతమార్తాండుఁడు
న్గణనాతీతుఁడు లేఖనారయమున న్దన్త్యాస్యుఁడైయొప్పు నా
రణకోలాహలకోవిదుండు కృతి సంరక్షింప బ్రార్థించెదన్. 2.

ఉ. వీణియ జేతబూని పతివీనుల కింపుగ నైగమంబులన్
పాణితలాన నంటుచు నపారమ్మృదూక్తిని బాడ నాజగ
త్ప్రాణపరాయణుండు సతి రాగము బెంపున గౌగలింపగా
వాణియు నవ్వుచున్ తనకృపామృతదృష్టిని నన్ను గాంచుతన్. 3.

ఉ. గౌరివివాహవేళ శితికంఠుని హస్తము చేతనొప్ప త
ద్ధారితనాగముం గనుచు భామిని భీతిలి, బాపుకొంటకై
చేరి "నమశ్శివాయ" యని సిగ్గిలు సేసతి భర్తృనామమున్
చా రమణీమణి న్గొలుతు నాదరమేదురబుద్ధిభాసన్. 4.

చ. కుముదిని రేనికి న్మగిని గోపకుమారకుముద్దురాణి మే
ల్కమలములన్వసించు కలకంఠి మనోజునిగన్నతల్లి యా
హిమగిరిరాజకన్యకకు నీడునుజోడగు బోటి మేటియౌ
కమల మదంబ నన్ను కృప గావగ నెప్డు నమస్కరించెదన్. 5.

పూర్వకవిస్తుతి.

సీ. వల్మీకసంభవ వ్యాసభట్టారక
మునిచంద్రులను ముందు మ్రొక్కుతోడ
శ్రీహర్షకవిరాజశేఖరుం డమరుక
భట్టి భోజుల జాల భక్తితోడ
కాళిదాసమయూరకాదంబరీకార
శంకరమాఘుల శ్రద్ధతోడ
భవభూతి భారవికవిచంద్రు బిల్హణు
నిత్యంబు నిర్మలనియతితోడ.

తే. గీ. మనమునందున నెంతేని మనన జేసి
వీరి యపురూపభావనాపీఠి బట్టి
యరుగదలచెద నెందేని నెరసు లున్న
దిద్దు డివె వందనములు సుధీంద్రులార! 1.

ఉ. ఎన్నదు నాంధ్రసత్కవుల నెంతయు భక్తిని పూజ్యులైన యా
నన్నయభట్టు దిక్కకవి నాచనసోముని యెఱ్ఱనార్యునిన్
గ్రన్నన నైషధాదికృతికర్తను పెద్దన వీరభద్రసం
పన్నుల కూచిమంచికవిపార్థివు తిమ్మన రామకృష్ణులన్. 2.

చ. అతులితధారగల్గి యలరారెను నేటి కవీంద్రులందు మేల్
స్తుతమతియైన యాంధ్రకవిభూపుఁడు శ్రీపదకృష్ణమూర్తి యా
ప్రతిమవిశేషకల్పనల వ్రాసెను భారత మాదిగా పర
శ్శతవరగ్రంథరాజముల సత్కవి నాతని సన్నుతింపనే. 3.

ఉ. మెత్తని పాక మొప్పు నిట మేలని పెద్దలు మెచ్చి యాడఁగా
నుత్తమకావ్యము ల్పలికి యున్నతకీర్తి గడించి మించి వి
ద్యోత్తమసత్సభన్ శతవిధానవధానము లెంచి జూపు శ్రీ
మత్తిరుపత్యభిఖ్యు మతిమంతుని వేంకటశాస్త్రి నెన్నెదన్. 4.

చ. నిరతసుఖాన్నదాతయును నిర్మలచిత్తయశోవిశారదుం
డురుతరభావశాలియు మహోత్తమశీలుడు పండితాళి నా

దరమున గారవించెడి బుధప్రవరుంపు స్వకర్మనిష్ఠునన్
బఱగెను నాకు దండ్రి పరిపక్వపుపుణ్యవశంబు పెంపునన్. 5.

ఉ. పెద్దలయందు భక్తియును పిన్నలయం దనురక్తి ధర్మమం
దద్దులు లేనిసక్తి పెరయాంబుజనేత్రులపై విరక్తి పెం
పొద్దికగా ప్రసక్తి యనునొప్పని నాదములు నిర్ముక్తి యుం
కెద్దియొ యుక్తి గల్గు పిత కెందుల కందవు? సుక్తిమార్గముల్.

తే. గీ. విధినిషేధకార్యంబుల విశదపఱచి
జ్ఞాన మిడజాలు గ్రంథసంస్కార మిచ్చి
పరుల సేవింప నక్కఱపాటులేని
శక్తి బ్రతుకగా జాలు నుపాధి నిచ్చె 6.

తే. గీ. నట్టి తండ్రియు నాచార్యుడైనవాని
నరయ చిలుకూరివంశవిఖ్యాతి కెక్క
నూతనకళ నిడిన యట్టి పూతచరితు
ఘనుని సూర్యప్రకాశశాస్త్రిని దలంతు. 7.

ఉ. రాతిరి యంచు నెంచక నరాతికినైనను జాలి బుట్టు నా
రీతిని భర్తృసేవ లొనరింపుచు నచ్చెడిపోవువారికిన్
చాతురిమీఱగా మధురసంబుల నూర్చెడి యన్నదాన మ
త్యాతతరీతి జేసి పరమార్థముగొన్న మదంబ నెన్నెదన్. 8.

ఉ. చండతరప్రభావిభవచాతురిశాబ్దమునందు సాహితీ
భండనమందున న్నెఱపి వాదనతాడనమునం బొనర్చి యు
ద్దండు లటంచు బేర్గనిన ధన్యుల పుత్రుల గంటివమ్మ మా
ర్కండపురీవరంబ నుతరాజితకీర్తి సదావలంబమా. 9.

క. శ్రద్ధను కావ్యాదుల నే
యుద్ధవమునగాని జదువనోపను విద్యా
వృద్ధుల సత్కృప కవితా
పద్ధతి నొక్కింత నేర్చి బహుసాహసినై. 10.

తప్పొప్పులు.

తప్పు.		ఒప్పు.		పేజీ.	పంక్తి.
చోటకును	...	చోటునకు	...	4	13
కకంణం	...	కంకణం	...	10	7
యమంగని	...	మెఱుంగని	...	,,	22
జారులు	...	జాణలు	...	13	9
తుది	...	మది	...	14	14
ముఖు	...	ముఖ	...	18	4
నోకించుక— పరిచయంబు	...	నోకించుక దనరు పరిచయంబు	...	21	15
జంత్రిముల	...	జంత్రిమ్ముల	...	22	8
ఝుది	...	ఝువి	...	28	4
భూమిని	...	భామిని	...	29	11
ఘాతములు	...	ఘాతముల	...	35	4
అంగుళీని	...	అంగుళిని	...	49	21
జహూంకరించి	...	బహూంకరించి	...	55	7
నెన్నడు గార వింతునో		నాతఁడ గారవించునో	...	61	17
చాపి	...	జాపి	...	64	1
సమాశ్రిము	...	సమాశ్రియము	...	66	23

జయవర్ధనుఁడు.

కథాప్రారంభము.

ప్రథమాశ్వాసము.

చ. పొలరెను పట్టణం బొకటి యార్యజనావృతపుణ్యభూమియై
మలగెడి గౌతమీనదికి మందల, చందనవృక్షశాఖలన్
లలితలతావితానములు రమ్యముగా బెనవైచి వీథులం
గలమగ కొత్తయంద మొడిగట్టినదై కమలాపురం బనన్. 1.

ఉ. ఆపురగోపురప్రకరహర్మ్యసమంచితచంద్రకాంతకాం
తోపలజాలనిర్మితమహోత్తమచిత్రకళాతివైభవం
బేపుగ నెన్ని జెప్పుటకు నేమహనీయకవీంద్రుఁడైన దా
నోపఁడు నే నటంచు దిగు లొప్పు దటంచు విరామ మందితిన్. 2.

సీ. వేదార్థములయందు విధిజ్ఞైన యొకఁడంచు
వేత్తలైన మణవరు విప్రవరులు
పరశురాముని మేటి పౌరుషవంతుండ్ర
ధర్మంబు లేదండ్రు ధరణివిభులు
ధనదునిమించెడి ధనికులై యుండియు
ధనదులై యుండిరి వణిజులచట
హరిపూజలను జేసి హాలకర్మ మొనరించి
యలరుచుండెద్ద రందు సంఘిభవుల

తే. గీ. ఇట్టి జగదేకనుతి కాటపట్టురీతి
బఱగి వర్ణధర్మంబుల బట్టు విడక
కమల కావాసమై యెల్ల గతుల మించె
కమలలోచను పరిపూర్ణకరుణ వశసి. 3.

వ. ఆ పట్టణంబున.

ఉ. ఉండెను విష్ణువర్ధను డనూనధరామరవంశజాతు డా 4.
ఖండలసంపద నన్నళినగర్భజునీశగు విద్య గల్గియు
ఖండితసర్వముం గలుగు కాతరుపోలిక కుందుచుండు ను
ద్దండదురంతదుఃఖసుగదా! యిల సంతతి లేనివారికిన్. 5.

ఉ. చేసెను లోకము ల్లుతులు సేయగ నెద్దియొ పుణ్య మంచు నా
చేసినదానికి న్ఫలము చేకురదాయె సికేమి జేయు నా
భూసురవర్యు డన్మదిని భూరివిచారము నూనియుండు నే
దోసము జేసి నేనెఱుగ తొల్లిటినుండి యిదేమి కర్మమో. 6.

ఉ. అట్టుల విష్ణువర్ధనుడు స్వాంతమునందున దుఃఖసాగరం
బట్టిటు నీదుచుండ నపు డాతని పుణ్యఫలంబు పెంపున
నిట్టయొకానొకండు చనుదెంచెను వాని గృహాంకద్ది త
త్పట్టణరాజమార్గముఖవర్తితమై దనరారుచుంటచేన్. 7.

సీ. నెఱి మీరు రుద్రాక్షనీలకాంతిచ్ఛట
కాలకంఠత్వంబు లీల దెలుప
మెడయందు వ్రేలాడు నిడు పైన జడ లవ్వి
గంగాధరత్వంబు గరపుచుండ

సారంగచర్మసంసర్గ మెంతయు కృత్తి
వాసత్వముం దేటపరచుచుండ
భూతిలేపనరుచిస్ఫీతమౌ దేహంబు
ధవళదేహత్వ మెంతయును దెలుప.
తే. గీ. అక్షమాలను చేదాల్చి యక్షయముగ
జపము జేయుచు బ్రహ్మతేజంబు లొలుక
భూమి కేతెంచినట్టి శంభుం డనంగ
విష్ణువర్ధను గృహమును బ్రవేశ మయ్యె. 8.

కం. ఎదురుగ జని భూమిసురుం
డదనం బగు భక్తితోడ నర్చన లిడి పా
ముదమున యతిని న్దోడ్కొని
పదిదినములపాటు నింట భక్తి భజించెన్. 9.

వ. తదనంతరంబున నాపరివ్రాజకుండు ముదితాంతరంగుడై విష్ణువర్ధ
నున కి ట్లనియె.

కం. మెచ్చితి నీగుణగణముల
హెచ్చుగ సంతోష మయ్యె నయ్యెడ మదికిన్
సచ్చరితాన్వయసంభవ!
యిచ్చెద నేదేని గోరు మిచ్చో నన్నున్. 11.

వ. విష్ణువర్ధనుం డి ట్లనియె. 12.

ఉ. పుట్టితి గొప్పవంశమున బొందితి సంపద లెన్నొ మీకృపన్
గట్టిగ శాస్త్రము ల్చదువగల్గితి జేసితి నెన్నియేని యా

పుట్టువ్రుసంమ నేకొంటిం బుద్ధికి దోపదుజ లోప మొక్కటే
పుట్టరు నాకు పుత్త్రికలు పుట్టకపోదురా! యంచు కుందెదర్. 13

కం. మంత్రమునో, శుభకర మగు
తంత్రమునో దేని నొకటి తత్ఫలదాయిన్
మంత్రణము జేసి దెల్పుము
మంత్రిజ్ఞా! నరకబాధ మలపగవలయున్.

వ. అని వేవిధంబుల దేవులాడు విప్రవర్యుం గాంచి. 15

కం. అయ మెంచి యమ్మహాత్ముండు
దయతోడుత నొక్క ఫలము ధరణిసురునకున్
దయచేసి దీని నీదా
దయితకు దిన నిమ్ము కల్గు తనయుం డనుచున్. 16

కం. ఇచ్చియు ఫల మారీతిని
వచ్చినచోటకును బోయె నయమున యతియున్
సచ్చరిత్రుడు దానిని
మచ్చికతో సతికి నిచ్చె మదవతి కంతన్. 17

కం. నెల దప్పెను కులసతి కపు
డెలమిని వేవిళ్ళ వోడమె నేనస్తుభువన్
కలుగమ రుచి చిత్రంబుగ
నెలమొక నెమ్మోము మిగుల వెలవెలబారెన్. 18

కం. నలు పయ్యె చూచుకంబులు
తళతళ చెక్కిళుల దోచె తన్వీమణికిన్

తిలకింప నయ్యె మధ్యం
బలసటయు నిశ్ఛిద్ర యధిక మాయెం గ్రమమై. 19.

కం. నవమాసంబులు మోసెను
ప్రవిమలనక్షత్రయుక్తబలసంపత్తుల్
జవ యగు గ్రహములు గూడిన
దినమందున సుతుని గనియె తేజము లొలుకన్. 20

కం. బాలుం డందమునందున
జాలుగ డిందుగ నొనర్చు జంద్రాదుల నా
జాలడె! యొక్కం డిట్టిను
నేలా? పదివేలమంది యెడ్డియకొడుకుల్. 21

వ. అంత నబ్బాలకునకు న్విష్ణువర్ధనుం డత్యంతామోదమనస్కము
లుండై, విధ్యుక్తకర్మములు నిర్వర్తించి, సకలజనామోదంబుగా
పుత్రోత్సవాదుల నొనర్చి, భూసురోత్తంసుల కత్యంతభూరిద
క్షిణాదుల నొసంగి, చేతోమోదంబున జయవర్ధనుం డను నామం
బిడి, కాలానుగుణ్యంబు లగు తత్కృత శైశవచేష్టల కానందించుచు
క్రమప్రకారంబున సుగుణాగ్రగణ్యుం డైన యాచిఱుతనికి విద్యా
రంభంబుం జేసి. 22

చ. క్రమముగ తండ్రి యాతనికి కాలము మించక చెప్పుచుండగ
న్క్రమకముతోడ బాలుడును తత్త్వముల గ్రహియించుచుండ శా
స్త్రములను గొంత వేదమును సర్వములైన విదేశభాషల
న్ప్రమదము గొల్ప నిర్వదవవత్సరమేగకె యబ్బె వానికిన్ 23.

ఉ. జ్యోతిషగానవిద్యల నజస్రము మానక నల్లె వేసి యా
పాతమహాప్రభావుడయి వర్ధిల జొచ్చెడి కాలమందు సం

భూతనవినయావనవిభూషణుడై దనరారఁ జొచ్చె న
జ్ఞాతము భీజనంబు సుమబాణుని బారికి లోఁగి వేగఁగన్. 24.

ఉ. ఆతని మోము గన్గొనుచు నాత్మల మెచ్చని వారు, మెచ్చి ప్రే
ప్సితమనోభవాస్త్రముల చేరిక నందని వారు, చేరియున్
చేతమునందు సిగ్గున గృశింపనివారు, తపింప నట్టివా
రాతని నప్పురిన్ గనఁగరారల యంగజయానలందునన్. 25.

వ. అట్టియెడ నాతని పితరులు వైవాహికక్రియ నిర్వర్తింపనెంచునం
తలో ననేకసంబంధంబులు వచ్చి తొందర జేయుచుండ నొక్కనా
డాజయవర్ధనుండు దనలో నిట్లని దలంచె. 26.

కం. పెండిలి యిప్పుడు నాకున్
గండంబుగ దోఁచుచుండె గారాముననో,
దండముననో మానరు గుది
బండ మెడకు తగులగట్ట మాతాపితరుల్. 27.

కం. అది జరిగిన నాకింకను
కదలగ నెట కేని వశమె? కావున నిప్పుడే
యదనుగద దేశ మెల్లను
ముదమున చరియించి చిత్రముల గనుగొనగన్. 28.

వ. అనుచు చింతించి దేశసంచారకుతూహలాయత్తమానసుండై యొక
కిం దెలుపకుండఁగ నాటిరాత్రియె పయనం బాయత్తపరచుకొని
భుజించి పవమానసమానయానం బగు గుఱ్ఱంబు నెక్కి యెందేనిం
బోయె. 29.

ఉ. చూచుచు పర్వతావళుల జూచుచు బెక్కు నదీనదంబులన్
జూచుచు పట్టణంబులను సొంపగు గ్రామసమూహసంపదల్
జూచుచు చిత్రచిత్రముల చుట్టు మహాటవి యొప్పుచుండగన్
జూచెను మధ్యభాగమున చూతవనం బొకదాను బోవుచున్. 30.

మ. అచట న్వారిలుచుండె నొక్క చెఱువందందు న్విలాసంబుగా
వచనంబు ల్వాసి జెప్పుచున్ సతులకు న్వాక్యార్థము న్దెల్పుచున్
ఖచరంబు ల్కడు ముద్దులొల్కుటనో! యాఖద్యోతు డత్యంతము
న్విచలుండై గనుచుంట గాంచి జలజంబే నవ్వె దానంతలోన్ 31.

చ. కనుగొని బ్రాహ్మణుం డచట కంజహితు న్విహగంబుల న్నగా
కనుతజలంబు డంబు నధికంబుగ మోదమునందు చాత్రలో
ననితరసాధ్యమై కడురయంబున బర్విడి బోవుచున్నవా
హనమును నిల్పి డిగ్గి వినయంబున సూర్యునిజూచి మ్రొక్కుచున్ 32.

వ. వచ్చి యాతటాకతటనిర్మితసోపానక్రమంబును, తత్రత్యచూతవిటప
చ్ఛాయలును, తత్తటవినిర్మితనానామణిగణఖచితవేదికాంతరంబు
లును కనుగొని యాశ్చర్యావిష్టమనస్కుండై యింత దుర్గమారణ్య
మధ్యమున కేశృంగారచేష్టాస్థానసరోవరం బెట్లు గల్గెనో యని
యూహించి భీతావహుండై ముందున కరుగిడి తటాకమధ్యభాగం
బున చిట్టిచిట్టియలలచే నిట్టట్టుల కదలింపంబడుజలజంబులును, తన్మృ
ణాళంబుల చంచుపుటంబుల పటపట మనిపించుచు నటనట సంచ
రించు రాజహంసంబులును, రాజహంసముఖోద్భూతమృదుమధుర
శబ్దంబులును, మృదుమధురరవసందర్భవికసితచంచుచ్యుతబిసకిసల
యసముదాయంబులును కనుంగొని యింతింతనరాని సంతసంబున
దంతధావనాదికం బొనరించి శతపత్రంబుల గోయుచు రాజహం

సంబులం బట్టుచు కొంతవడి జలక్రీడందనిసి కూలంబు జేరి వలు
వల ధరియించి యార్ద్రవసనంబుల దడియారనారవైచి పథిశ్రమ
వాయ నొండొకచో విశ్రమించె నిది యిట్లుండ. 33.

కం. అయ్యాది చోరుల వాసం
బయ్యెడ వారెట్టి క్రూర మగు పను లైనన్
జయ్యన నిర్వర్తింతురు
కుయ్యిడ విడిపోరు రాతిగుండెయు లగుటన్. 34.

కం. చెరబట్టుదు రయ్యెడ కుల
సరసిజలోచనల దెచ్చి సంబరపడుచున్
విరివిగ బాటల గొట్టుదు
రిరువది మైళ్లుండు నెట్టు లరసిన పురముల్. 35.

తే. గీ. అట్టి విపినాంతరంబున హాయి మేను
మరచి నిద్రించుచున్న బ్రాహ్మణుడు రాత్రి
పదియు నొకటైన మానడు నిదురవోవ
గలదె? నిద్రకు సుఖము నాకటికి రుచియు. 36.

ఉ. అంతట కొంతసేపటి కమాంతము మూర్ఖులు తస్కరుల్ రసా
లాంతరభాగమందున హయంబుల డిగ్గి పరిక్రమించి యా
ప్రాంతమునందు పండుకొని బాఢసుషుప్తిని గొన్నవాని నం
తంతన జూచి యచ్చెరువు నందియు దోడన వారు క్రుద్ధులై. 37.

కం. ఎవ్వడవోరి నీ విటు
సవ్వడి లేకుండ వచ్చి శయనించితివా!

ఇవ్విపినంబున గల ను
మ్మెవ్విధినో రూపు మాప నెంచితివటరా! 38.

తే. గీ. అనుచు భాషించుచును లేచి యుండ నప్పుడు
జయుని చుట్టును జేర ఖడ్గయుతు లైన
చోరులను గాంచి భయ మంది శూన్యహృదయు
డగుచు నంత కొంతకు తెల్వి నంది మదిని. 39.

కం. నియమము నెరవేర్చెడి యో
నయకోవిదులార! గొనుడు నాదు నమస్సుల్
దయ నిర్హేతుకముగ నా
పయి బరపగ దలప నెట్లు వల దని యందున్. 40.

ఉ. ఏ నది కోరియే యిచటి కిట్టుల వచ్చితి నింతకంటె నా
మానసమందు కోర్కె యొకమాత్రము లే దని నమ్ముడీ ననున్
మానక చంపివేయు డిక నామకకష్టము లుండవం చనన్
మేనులు ఝల్లుమం చనియె మించిన జాలిని తస్కరాళికిన్. 41.

వ. అట్లు జాలి గని తస్కరు లెత్తిన విచ్చుకత్తుల దించి యేమినాయనా! నీ వెవ్వడివాడవు? ఏల యిట్లు వచ్చితివి? నీ కష్టంబు లెట్టివి? నీకీ విరక్తి యెట్లుగ జనించె? నిన్ను నిర్హేతుకముగ జంపెడి రాక్షసులము గాము. నీదు వృత్తాంతము సవిస్తరంబుగ వాకుచ్చుమనుడు-జయవర్ధనుండు సమయోచితంబుగ వారికి కరుణ కల్గునట్లుగ తన వృత్తాంతంబు గల్పించి జెప్ప, చోరులు వాస్తవ మని నమ్మి యాతని చేత దమ యునికి నొరులకు జెప్పకుండునట్లు ప్రమాణంబు చేయించుకొని, వానివద్ద నున్న వసువస్త్రాదికంబుల లాగికొని, జీర్ణవస్త్రంబుల ధరియింప నిచ్చి, కన్నులకు గంతలం గట్టి, గుజ్జంబుపయిం

గూర్చుండబెట్టుకొని, ఒక గంటయైనను గాకుండఁగ నావిపినబహిః
ప్రదేశమున దించి, యథేచ్ఛం జనిరి. 42.

కం. జయవర్ధను డాదాప్రున
నయనాలను గోచరింప నగర ఘుక్రట్టుల్
పయనించి పోయి యట నొక
హయశాల యరుంగుపయి రవంత యొరుగఁగన్. 43.

తే. గీ. కకంఠాం బని యాపురి ఖ్యాతి కెక్కు-
నార్మయధ్వజు డంచు నఖ్యార్థితుండు
పరమధర్మ్మండు నేతయై బరగు దాని
కతని కైకైకపుత్రిక యలరు నొకతె. 44

కం. హేమారుణ యను నామం
బాముద్దులబాల కొప్పు నన్వర్థంబై
హేమమ్ము వంక లెన్నుచు
హేమించెడి తనువు గల్గి హెచ్చై యుంటన్. 45.

ఉ. మందురచెంతనే వెలయు మందిర మొండొక టింపుమీఱి పౌ
రందరనందనాంఘ్రియుగరాగనిశాంతము వై జయంతమున్
క్రిం దొనరింపజాలు రుచికిన్ దగు తా వయి మున్ను పుత్రికై
కందళితాంతరంగు డయి కంకణనేత రచింపజేయఁగన్. 46.

ఉ. అంతట ప్రాంతసౌధశిఖరాంతవిలంబితరజ్జు వ్రాని సీ
మంతిని యొర్తు భూస్థలికి మానముతో డిగి వచ్చుచుండె నా
వింతను జూచుచు న్జయుడు విభ్రమమందుచు నుండ నంతలో
నింతియు జేరవచ్చె నట కేమి యరుంగనియట్లు లాతనన్. 47.

వ. గాఢనిద్రాపరవశునివలె నటియించుచుండు నంతలోన నయ్యబ్జ
వదనయు,

కం. చేతను వీఁపున దట్టుచు
నేతెమ్మిఁక లెమ్ము! లెమ్ము! యింక నటంచున్
భీతిని మెల్లగ బల్కుచు
నాతతజవమైన యొక్క యశ్వము జూపెన్. 49.

తే. గీ. చూపి యద్దాని సరిపోల నోపు నొక్క
హయము నెక్కి లతాంగి ముం దరుగఁ జొచ్చె
నేమి యిది యేమి యంచు నొకించుకైన
పృచ్ఛ జేయక దా నెక్కె విప్రవరుఁడు. 50.

కం. ఆకాంత యాద్విజన్ముం
డేకరణిని యున్నవారొ! యెవ్వరొ! వీరం
చాకలనము జేయుట యన
చేకూరనియట్టులుండె జీకట్లపుడున్. 51.

తే. గీ. ఎక్కి యట్లుగ కొంతదవ్వేగ నపుడు
జయుని మనమున కెంతొ సందియము వొడమ
మెల్లగా నేదొ పలుకబో, పల్లవోష్ఠి
యనియె నాతని పల్కున కడ్డు సొచ్చి. 52.

తే. గీ. త్రోవలోపల భాషింప తొందరేమి?
లోకు లన్న నెరుంగవే కాకు లనుచు
లేనిపోనివి కల్పింతురి హాని కల్గు
నందుచే మల్లెవిరితోట కరుగవలసె. 53.

వ. అప్పుడు చెలికత్తెల నిద్దుర నుంచియుంటిని కావున కొంచె మాలస్య
ముగ నే నింటి కేతెంచినను జలక్రీడార్థ మరిగితి నని లోకులును,
తలిదండ్రులును భావింతురని యిట్టి సాంకేతికస్థలం బేర్పరచితి నని
నెమ్మదిగ నా సారసగంధి పల్కుటయును, 54.

తే. పాప మీ బాల యెవరినో వలచి, పిలిచి
నన్ను వానిగ భావించె నంచు దోచు
ఎంత కుందునో సత్యమ్ము నెరిగి పిదప
దైవగతి యెట్లులుండునో తలపదరమె? 55.

ఆ. చిత్రమగును నాచరిత్రమ్ము దలపగ
చచ్చి బ్రతికినాడ మ్రుచ్చులకును
జిక్కి దైవ మేమి చేయంగ నున్నదో
యని విచారమగ్నుడై యతండు. 56.

వ. కొంత దూరం బరుగునంతలో వెంబడి పరువెత్తుకొని వచ్చుగుఱ్ఱం
బుల పదధ్వనులు వీనులం బడుటయు నాలకించి, మాయతివమిన్న
గుండియ లవియ, మన వెన్నంటి వచ్చెడి గుఱ్ఱపుదళము పాటచ్చ
రులని దోచెడిని, పట్టువడుదుమేని ప్రాణహాని యగునను చు దన
వారువంబు నత్యంతవేగంబునం బర్వెత్తించుటయు, నా జయవర్ధ
నుండును తత్ప్రకారంబు ననుసరింప, వెన్నాడు రౌతులు వీరి
జాడల దూరాన నుండి గన్పట్టి తమ వాహనంబులకుం బని కల్పిం
చుటయు, వీరిరువురును కర్తవ్యతామూఢులై వారువంబులు గొం
పోయినకైవడి వాయువేగంబునం బారజొచ్చిరి. చోరులును తెల
తెలవారువరకును వీరల వెంబడించియును ప్రయోజనంబుం గానక
యథేచ్ఛం జనిరి. 57.

ఉ. అంతట మానినీమణియు నమ్మయ! దాటితి మంచు బల్కి సా
ర్వాఙ్గాంతర మందు నున్న జయవర్ధను గన్గొని యమ్మయో! యటం
చెంతయొ నార్చి నేలబడ, నేమియు దోచక బ్రాహ్మణుండు నా
పొంతనె యున్న నీరముల బోసెను దోసిట దెచ్చి మోముపైన్

ఉ. పోయుచు నామె నెమ్మొగము పోడిమి గన్గొని వాడిమైన యా
కాయజు బాణఘాతముల గంటువడన్ మనమెల్ల నా జయుం
డాయపురూపమా సొగసు నారసి నీరయిపో గరంగుచున్
హాయిగ మాని బ్రహ్మ మటు లాత్మ దలంచెను నిశ్చలాత్ముడై 59

చ. జడ యని కేశపాశ మని జారులు కొందరు చంచరీకపుం
జిడుదగుపంక్తి యం చనగ నేర్తురు నే ననుకొందు దీనిని
న్నడివడిగా విధుంతుదుడు పార్వణచంద్రుని బింబమంచు నీ
పడతుక నెమ్మొగంబు గని వచ్చి నిలంబడె నంచు వెన్కగన్. 60.

ఉ. అబ్జమె దీని మోమనెదమా! యది చంద్రుని కోడి వాడు; నా
యబ్జడె కల్వచాన విరహంబున కోర్వగజాల కుర్విపై
కబ్జదళాయతాక్షిరుచిరాననమై చనుదెంచె నాదమా
కుబ్జత కృష్ణపక్షమున గుందుచు డిందడె యల్లనల్లనన్. 61.

చ. ఇల సుపమానము ల్సుకవు లేర్పడ బల్కిన నెల్లవస్తువుల్
లలితము లౌచు నచ్చుపడరావని నాహృదయంబు జెప్పటన్
మలగియు నేమిచేయుటకు మామకబుద్ధి స్ఫురింపకన్యమ
క్కలువ యొకండె యిక్కలికి కన్నులకీడని యెట్లొయెంచెదన్. 62.

ఉ. నాసికతోడ బోలుటకు నర్మిలి జేసి తపించి తొల్త నం
దాసను పీక సూతిలలతాంతము సిగ్గును గాంచి యంత నా

శ్వాసము నంది "ఊరితుద" వంచిన శీర్షము నెత్త్రదాయె నా
హా! సరివారిలో నలతిన్నై మనువారికి నిట్టు లౌ గదా. 63.

ఉ. పల్లవతుల్యమైన చెలి పాటలమౌ నధరంబు కాంతులన్
దెల్లని దంతపంక్తి రుచి ధీరత వ్రాక్కి నటించుచుండగా
జెల్లును విద్రుమంబున ఖచించిన ముత్తెపుజాలనంగ; సం
ఫుల్లసరోజనేత్రి స్మితముగా బొసరించెడి భాగ్య మబ్బునే. 64.

వ. అని కొంతవడికి తెల్వొంగని మనమున నిట్లని తలంచె. 65.

తే. గీ. ఏమేమో యిటులను పర
భామామణి గాంచి దురితపంకమునందున్
మామకచిత్తము దిగవడె
నేమందు జితేంద్రియత్వ మేటం గలసెన్. 66.

కం. పరకాంతల దల్లులవలె
పరధనముల లోష్టములుగ బరసుఖదుఃఖ
స్ఫురణములు నావిగా మది
నరసెడి నేనేల యిట్టులైతినో! యకటా! 67.

శా. ఏమోగాని మదీయమానసము తన్వీలగ్నమై భగ్నమై
నీమంబు న్విడనాడుచున్నయది; దీనింబట్టి జూడంగ నీ
భామారత్న మనన్య యంచనుచు సంభావింతు హృద్వృత్తియే
ప్రామాణ్యంబు వహించు సందియము సంప్రాప్తింప నేక్షణా.

వ. అని తలంచి పట్టరాని తమకమ్మున గ్రమ్మరన్. 69.

ఉ. బోడ్డనబావిగాఁ బొలతి బొడ్డును భావనజేసి చీమలా
యొడ్డున జేరగాఁ దలఁచి యొయ్యన దీనబారుగాఁ దలం
పొడ్డకుమో మనంబ! యిది యుగ్మలి కొప్పెడి నారుసౌరుజు
మ్మొడ్డియనా? కనం జనుమ మేన్పను నీడగు బుద్ధిజాతికిన్. 70.

ఉ. బంగరుబొంగరాల పరిపాటి చనుంగవ త్రోసివేయుచో
నంగన సైకతోరుకటి యాగక నింగికి గెంటుచుండ నా
సంగరమందున న్నిలువజాలక మధ్యము మాయ మయ్యె నీ
యంగన కంచు నెంచెద మహాత్మ వలిర్పగ చింత జేయుచున్. 71.

ఉ. రంభ సృజించి దా నొకడె లాక్షణికుం డని మించి గర్వసం
రంభము బూనియున్న యజు రాజసబుద్ధిని దూలజేయగా
శంభుని వైరి యీతరుణి జక్కగ దా రచియించె లేనిచో
సంభవ మౌనె యూరులు పసందుగ నిందుముఖీలలామకున్. 72.

తే. గీ. చంద్రు ఘాటికి నోర్వంగ శక్తి లేక
కోకనదములు యోజించి కూడి మాడి
చంద్రముఖి మోము నిజముగా చంద్రుఁ డనుచు
వలచి పదరూపమై కొల్వ వచ్చెనేమొ. 73.

వ. ఇట్లుగ నాపృథివీసురుండు మదనవేదనాదోధూయమానమానసుం
డై యుండ నంతలో నక్కాంత తెల్వింగని, దురంతచింతాకులిత
స్వాంతయై, మలినీకృతసర్వాంగుండును, పేశుణాసహ్యావసనధారుం
డును నై, నిగురుగప్పిన నిప్పుచందంబున నొప్పు నప్పుడమిదేవుం
గనుంగొని, యేవము నంది, వాని యాననము నాలోకింపక పలుక
నోల్లక నల్లన దురపిల్లుచు, నాపల్లవపాణి మావల్లభు దూగిదూరి,
కొండొకవడి కిట్లు దలపోసె.

ఉ. నాకును మంత్రిసూనునకు నెమ్మిలి మైత్రి మదేల? యబ్బ బో
తేకువ నందకుండ నిటు దెప్పరమౌ మతి వానికేల? నే
వ్యాకుల మంద నేల? యిటు లంతిపురి న్విడి వచ్చుటేల? నీ
ప్రాకృతు జేరనేల? యిది ప్రాక్తనపాపఫలంబె గానిచోన్. 75

ఉ. ఇంటికి బోదునా; జనులు నెంతయొ వింతగ నాడిపోదు రే
మంటకు నోపమి న్పితరు లాత్మలయందున నీచభావమున్
వెంటనె గాంతు రంచనుచు వేరుగ పెక్కుగ నేల? యంచు దా
కంటికి మంటికిం గలియుకై వడి నేడ్చె లతాంగి చెంగటన్. 76.

శా. ఏయేపాపములన్ పురాజననమం దేజేసినానో కదా
నాయాదుష్కల మంతయున్ కుడువకుండన్ తీరు టెట్లా నొకో
నాయంభోజభవుండు గాని తరమే; యాపాతనానాభవ
వ్యాయామంబుల నైన పాపసుకృతప్రాబల్యముల్ పొందకన్. 77.

కం. పుట్టిన నెల్లను గిట్టును
గిట్టిన ప్రాణులును మరల గిరికొని యిలలో
పుట్టక మానునె! యిక నే
పట్టున గిట్టంగ దలప ఫల మే మందున్. 78.

తే. గీ. బ్రతికి యుండిన శుభముల బడయవచ్చు
ననెడి నార్యుల వాక్కు లనాదృతములె?
ఆత్మహత్యను జేకొన నఘముకాదె
యనుచు చింతించి యొట్టకే నతివమిన్న. 79.

కం. ముంచిన తెల్పిన ప్రాగ్జని
సంచితమే హేతు వౌట జనియెద నది యే

గించిన గతి; జెడివచ్చిన
ధరించుకొనగలేనె! గళము త్రోస్త్రో ధృతిత్రో. 80.

వ. అనుచు చింతించి నిశ్చయముఖంబున నామె యుండ బ్రాహ్మణుం
డునుపరిసరంబులం దిరిగి దంతకాష్ఠంబుల కొన్నిఫలంబుల సేకరించు
కొని వచ్చి, కొన్నిటి నామెవద్దం బెట్ట నామెయు వాని నుపయోగ
పరచి యుత్తరకర్తవ్యం బేమి? యని యడుగుదానివోలెనిలువబడు
టయు నామదవతిం బల్కరించుట యనుచితమని నిర్ణయించుకొనిన
యాజయవర్ధనుండు సమాధానంబుపగిది హయంబు నధిరోహించె.
అంతట నామెయు తదనుసారిణి యాయె నట్లు బోవం బోవ. 81.

తే. గీ. ఉభయతటముల నొరయుచు నొప్పు లీల
సుడుల బాఱుచు నొయ్యారినడక లలర
భర్త గూడెడి తమకాన బఱుగు నొక్క
దానదిని వారు గాంచిరి దారి నడుమ. 82.

చ. కనుగొని సంతసించి నదికై కరము ల్మొకిళించి మ్రొక్కి రే
వును దరిచేరి నావపయి పూర్వసువాసిని యోర్తు నావికున్
పనిగొని మాటిమాటికిని ప్రార్థన జేయుచు నుండ నావికుం
డనుశయ మొందకుండ నను నాయుసలమ్మకు నిట్లు గ్రమ్మరన్. 83.

ఉ. నావను దాటవచ్చెడి జనంబుల ద్వారపు రైన బీదల
స్వేచ్ఛగ గాంతు వారల లోక మీస మొసంగకె యెట్లు పుచ్చెదర్
జీవిక కేవు నీనియెడ జెచ్చెర డిగ్గు మటంచు బల్కగా
నావెడగుంబడంతి ముఖ మక్కట వెల్వెలబాఱ నూర్చెదేర్. 84.

ఉ. ఆవిషయంబు నంతయు సమగ్రముగా పరికించుచున్న యా
భూవిబుధుండు సిగ్గువడి మ న్ననుభూతముగాని కష్టమే
నేవిధిదాటువాడ మది యీసతి తా బతిమాలుచుండగా
"కావుత" మంచొడంబడనిగండడు మ మ్మొటు సేయునోకదా. 85.

తే. గీ. ముసలి జూచిన నామది మసలు జాలి
యేమి జేయును నిర్ధనుం డెంచ జగతి
నగలు వసనాలు దక్క యీముగువవద్ద
నాణె మొండైన గల్గు చందాన లేదు. 86

ఉ. ఏమి తలంచి యిట్లు పరమేశుడు మమ్ముల సంఘటించెనో
యేమి ప్రమాదము ల్జరుగ నేర్పడియున్నవొ? యీమె యెవ్వరో
యేమికతాన నిల్లు త్యజియించి తనంత తెగించి వచ్చెనో
కామిని చేలచెంగునను గట్టిన యగ్నికణం బగునేమొ నాకికన్. 87.

మ. అని భూమీసురు డాత్మ నెంచుతఱి నయ్యంభోజపత్రాక్షియున్
మనమం దేమి దలంచెనో యెఱుగ హేమంబైన హారంబునం

దనుమానింపక కొంత దెప్పించియుడ నయ్యార్యపుత్రుండును దా
జని దానిం గొని యేఁగి నావికునితో సౌమ్యంబుగా నిట్లనుఁ. 88.

తే. గీ. ఓయి! నావకు కేవుగా నీయవలయు
నల్పధనమున కిత్తు నీహాటకంబు
వృద్ధభామిని! మమ్ము దరింపజేయు
మయ్య' యియ్యేటి గురుఁడు భవాబ్ధిఁ బోలె. 89.

వ. అనుటయు,

కం. జయవర్ధను గీర్తింపుచు
నయమున దోనియంగ బూనె నావికు డంతన్
బయనింపసాగె నవ్వయు
నయుతంబుల నతులు నుతులు నర్పణ సేయుచున్. 91.

ఉ. అవ్వలి యొడ్డు జేరిన యనంతర మందఱు నావ డిగ్గి పో
నవ్వ క్రమంబునన్ జయుని యంతికసీమను జేరి పల్కె నే
నెవ్వలన న్మఱొండు గతి యేర్పడ నట్టి యనాథ మొక్కదన్
బువ్వయు పుట్ట మిచ్చి నను బ్రోచిన నిచ్చలు నంచి పెట్టెదన్.92.

తే. గీ. అనుచు బతిమాల నట్టులె రమ్మంచు నతఁడు
దైవ మేమేమి జేయఁగ దలచినాఁడొ
అని విచారమగ్నుఁ డగుచు నరుగఁజొచ్చె
"హేల" యనునెడి పట్టణం బేగు తోఁచిన. 93.

వ. అంతట నాసాయంకాలంబున కా మువ్వురునుం బోయి, హేలా
పురిం జేరి, యం దొక సత్రముం బ్రవేశించి, నాటిరాత్రి కట భు
జించి, శయనించి రంత మఱునాఁడు. 94.

తే. గీ. కోడి కూయుంగనే మేలుకొంచు జయుఁడు
కాల్యకృత్యంబులను దీర్చి గడఁగి స్నాన
మాడి నొసట విభూతి పొల్పార దీర్చి,
పేటివణిజుల వీక్షింప వెడలె నంత. 95.

కం. పంచాంగము గొని విపణికి
సంచితగతి నేగి వణిజు లాలింప ననేఁ
మంచిదొ కాదొ గ్రహముల
సంచార మెఱింగి తెలుపఁజాలుదు మీరుఁ. 96

కం. వచ్చినచో మీజాతక
మిచ్చిన ఫలములను వ్రాసి యిచ్చెద నిజమై
చెచ్చెర జరిగిన పైమీ
యిచ్చయు నాప్రాప్తి దనరు నే ముందు నికన్. 97

తే. గీ. మాది గోదావరీతీరమందు నొక్క
పల్లె దీర్థయాత్రల జేయఁపయన మైతి
మంత త్రోవలో దొంగలు కొంతమంది
ముల్లెలెల్లను మావద్ద కొల్లగొనిరి. 98

వ. మేము మువ్వుర ముంటిమి. యీరోజున కేగు భోజనపదార్థంబుల నిప్పించిన జాలునని సయుక్తికంబుగ జెప్ప నవ్వణిగ్వరుల్లు నట్లయని యనుమతించిరి. 99

ఉ. అత్తఁడు వ్రాయు వ్రాతలు యథార్థములై తనరారఁ జూచి వా
రాతతమోద మంది వినయంబున బిల్చుచు మాకు నిచ్చులున్

జాతకము ల్విచారణ మొనర్చి ఫలంబులు వ్రాసి యిచ్చినన్
పాతికరూకల న్నియతి మానక యిత్తుము మాసమాసమున్. 100.

క. అని చెప్పిన జయవర్ధను
డనుమోదము నంది తాటియాకుల నిల్లున్
గొని యద్దెకు నట జేరెను
వనజాస్యయు మానదాయె వనటం జెందన్. 101.

కం. హేమారుణజయవర్ధను
లేమా! మాట్లాడ రెందు కిట్లుందురో! భా
ర్యామణియును భర్తయు గా
రేమో? యని ముసలి యెంచ దెన్నడు మదిలోన్. 102.

తే. గీ. జరుగుచుండగ నిట్లు ప్రస్తావనమున
నొక్కరోజున వర్తకుం డొక్క డనియె
రత్నవర్తక మందు దలంపు గలదు
రత్నపరిశీలకుడు గావలయు నటన్న. 103.

తే. గీ. దాన నాకు నొకించుక గరిచ
యం బటంచు జయుం డన నల్లె యైన
నింక మాకేమి కానలె? నేల పరుడు
విూకె యిచ్చెద మేబదిరూక లెలమి. 104.

ప్రథమాశ్వాసము
సమాప్తము.

జయవర్ధనుడు.

ద్వితీయాశ్వాసము.

ఉ. ఆపురి రామకాంతు డను నట్టి నృపాలకు డేలుచుండె: వా
డేపడతిన్ గనుంగొనిన నేమరకుండగ నాటిరాత్రి యే
పాపవిభీతిలేక తన పాన్పున జేరిచి కూర్చు; దానికిన్
కాపుర మూడినన్ సరె; జగంబు తనున్ శపియించినన్ స

క. మంత్రియు నృపతికి ననుగుణ
తంత్రవిదుం డగుచు నిష్ఠతను బేర్పడి తా
మంత్రిణము మాని యబలల
జంత్రముల పగిది దెచ్చి సమకూర్చు సదా.

తే. గీ. ప్రజల నష్టాక వెట్టెడి వారి గాంచి
యెవ్వ రేమనగల? రన్న నెవడు వినును
కంచెయే చేను మేసిన కా పటంచు
పల్కువా రుండు రే యన్నపగిది నుండె.

ఉ. రాజ్య మరాచకం బగు తెఱంగున నుండెను ధర్మకార్యము
పూజ్యము లయ్యె మన్మథుని పూజ లనంతము లయ్యె కాం
భోజ్యము లైనవస్తువుల బోలుదు రంచు పరిచార మేర్పడె
వ్యాజ్యము లెక్కువాయె నిక ద్యాజ్యములాయెను వేదశాస్త్ర

వ. ఇట్టి పరిస్థితిలో.

ఉ. వర్తకు డొక్క డాపురికి వజ్రము నొక్కటి నమ్మ దెచ్చి భూ
భర్తకు జూపి దాని వెల పాతిక లక్ష లటంచు జెప్పి త
ద్వర్తకు గల్గు గౌరవ మెద న్గ్రహియించి తదీయమూల్యమున్
బూర్తిగ నెంచి చెప్పు డనె బోషితరత్నపరీక్షకాళితోన్. 6.

వ. వారలును తదీయరామణీయకముం గాంచి, వివిధంబులుగ వెలలం
జెప్ప నసంతృప్తుండై సచివున కావజ్రం బిచ్చి, యప్పురింగల రత్న
పరీక్షకులకుం జూపి ధరలన్ దెలిసికొని రమ్మని పంచె. అట్లు
పోయి యాయమాత్యవరుండు తత్తత్పరీక్షకులకుం జూపిన. 7.

ఉ. తొమ్మిదిలక్ష లీమణికి తోసముతోడుత నీయవచ్చు నా
నమ్మిక యంచు నొక్క డను న్యాయము వింశతిలక్ష లీయ నా
నమ్మిక యం చొకం డన గనంగను నిర్వదియైదులక్ష లీ
సమ్మత మంచు వే ఱొక విచక్షణు డయ్యెడ బల్కె ధీరతన్. 8.

ఉ. చెల్లును దీని కీవిలువ జెప్పగ నంచు నిరూఢి లేకటన్.
తొల్లి విధాన నెవ్వరికి దోచిన రీతిని వారు జెప్ప దా
వల్లె యటంచు బోయి జయవర్ధను చేతికి నీయ నాతడున్
కల్ల నిజంబులం దెలియగా గనుచు న్విఱచె న్నిజోష్ఠమున్. 9.

తే. గీ. నహహ! యంతంబు వర్ణింప వలనుగాదు,
కాన నీవచ్చు దీనికి కాని యొకటి
అంచు బల్క నిర్విణ్ణుడై హాస్యమాడు
చుంటివా? యబ్రిమయ్యె నీయుబుసు వినిన. 10.

క. అనువా? పరిహాసం బది
జనపతికార్యంబులందు జడమతి! యోహో

చనుదెమ్ము రాజసభకును
మనియెదె? భూపాలకోపమహిమకు గుఱియై. 11.

వ. అనుచు నమ్మంత్రి జయవర్ధను డెంత జెప్పినను వినకతోడ్కొనిపోయి యామూలాగ్రంబున రాజునకు న్నివేదింప నాతడు జయవర్ధనుని దిక్కు మొగంబై.

ఉ. ఏమది దారుణంబు కనవేమయ విప్రుడ యింతగర్వమా
భూమిపతిత్వ మూని కను పూజ్యుడనై దనరారు నన్ను నీ
వామికనూని యిట్లు పరిహాసము చేసెదె? కాదటందువా
యీమహనీయవజ్రమున కీయసదైన ధరన్ వచింతువే. 13.

వ. అనిన భూవిభు మాటల కడ్డంబై భూవిబుధుం డిట్లనియె. 14.

చ. నిజమగు వజ్రమైనయెడ నిక్కమె యావెలచేయునంట, యే
కుజనుడు చెప్పె మీ కెదియొ కూయగ, నేమగునయ్య దీనిలో
నిజమును జూపెదన్ గనుడు నేడిదె యంచని దానిలోహపున్
ధ్వజమున గొట్టగా నదియు తత్క్షణ మాయెను వేయి వ్రక్కలై. 15.

తే. గీ. వజ్రమది వజ్రముననె చీల్పంగబడు న
టన్న లోకోక్తి యెఱుగకె యున్నవారె?
నా వచించెడి పలుకు చందమ్ము గనక
కోపపడినను లాభంబె కువలయేశ. 16.

ఉ. వాని వచోనిగుంభములు వాని వినమ్రత వాని శాంతమున్
వాని విశేషనీతియుతభావము వాని పరీక్షదక్షతన్
వేనికి గల్గబోవనుచు బేర్కొనుచుండగ నాసభాసదుల్
వాని నహేతునిందలకు బాల్పడజేసితి నంచు భూపుడున్. 17.

క. సిగ్గిలి దా జయవర్ధను
దగ్గరకును బోయి వినయతత్పరమతియై
యొగ్గొనరించితి వాక్కుల
తగ్గుడు శోకంబు నుడిగి ధరణీదేవా. 18.

క. ఒనరించినారు మీరలు
ఘనతర మైనట్టి యిట్టి కార్యము నాకై
యనుచును తోడ్కొని తగు నా
సనమున గూర్చుండ జేసి సాదరబుద్ధిన్. 19.

తే. గీ. నేను మొదలుగ మీరలు నియతి నాస
ముక్తమునయంద రత్నపరీక్షకు లయి
వరలగోరెద జీతంబు వందరూక
లిత్తు నంగీకృతిని దెల్పుఁడీ యటన్న. 20.

వ. జయవర్ధనుండు వల్లె యని తత్పదం బధిరోహించె. రాజును జయ
వర్ధనునం దమందాదరుండై యొప్పుచుండ కొంతకాలం బరుగు
నంతలో మంత్రి దురంతవ్యాధిపీడితుండై దివి కరిగిన తత్స్థానం
బందు జయవర్ధనుండు నియుక్తుం డయ్యె. 21.

తే. గీ. ఓడ లగు బండ్లు బండ్లగు నోడ లోకపు
డమవస చనంగ బూర్ణిమ యరుగుదెంచు
కష్టసుఖములు బండిచక్రములపగిది
నఖిలజీవుల జీవితమందు దిరుగు. 22.

సీ. ఏమూల జూచిన నెంతేన ననర్ఘమౌ
దానధర్మంబులె దనరుచుండు

ఏవంక జనుచున్న నితిహాసపూర్వక
వేదశాస్త్రంబులె వినఁగ నొప్పు
ఏపక్కఁ గనుఁగొన్న నింపుమీఱెడి సత్త్రి
పాఠశాలావళుల్ ప్రబలుచుండు
ఏదిక్కుఁ జనుచున్న నా దిక్కునను నిర్మ
లాంబుతటాకకూపాది తోఁచు.
తే. గీ. సుచితవైద్యశాలల లెక్కఁ గొకటి కాదు
పరమసౌభాగ్యభాగ్యసంపన్న మగుచు
వర్ధిలఁగ జొచ్చె నల్ల జయవర్ధనుండు
సచివుఁ డైన కాలంబున నచిరగతిని. 23.

తే. గీ. జయుని సన్నుతి జేయని జనులు లేరు
ప్రబల మగు ప్రేమ బొందని ప్రజలు లేరు
వాని నుతి గట్టువడనట్టివాఁడు లేఁడు
విభుఁడు మాఱాడలేఁడింక వేయు నేల. 24.

క. ఏన్నండును హేమారుణ
గన్నెత్తి కనండు తన యగారమునందే
యున్నను కన్నెయు చూచుట
సున్నసుమీ వన్నెకాని సౌంఘ్యకయపుమక్. 25.

క. హేమారుణ కేలోపము
నామంబున కేని లేదు నాకీమణి దా
నేమాత్రము భోగంబుల
కామింపద యట్టులుండ గాంచుఁ మహామా. 26.

కుందుచునుండు సదా గో
విందుని నెమ్మదిని నిలిపి వీడక జపముల్
పొందుగ జేయును జయునకు
నెందే నుపకారములను నెంచును జేయన్. 27.

ఈమె యిట్టుల జయవర్ధనుండు జూపు నాదరాతిశయంబులకు సంతోషాశ్చర్యవిషాదంబుల నందుచు నొకవిధిని కాలంబున్ వెళ్ళబుచ్చుచుండె. జయవర్ధనుండును హేమారుణాప్రసక్తి గాని, తదీయ దర్శనంబు గాని సక్తంబగు నెడ మన్మథవ్యథావ్యథితమానసుండై. 28.

వీణానాదాలాపిని
యేణాంకమృగాయతాక్షి నిందిందిరస
ద్వేణిన్ మృదుతరపల్లవ
పాణిన్ సుశ్రోణి దీని బాయన్ దరమె. 29.

గీ. అని విమోహితు డయ్యును యంతలోన
తెల్వి గనుగొని తనయందు తీపిలేని
యన్యపతి బల్మిమై గవయంగ నెంచు
టదియు నిహపరంబులకు సన్యాస మిచ్చు. 30.

అని మతిమరల్చుకొనుచుండు నివి యిట్లుండ. 31.

గీ. రజకి యొక్కతె నిత్యంబు రాజగేహ
మంత్రిగేహములయందు నంబరము లుదుకు
నంత నొకనాడు మంత్రిగృహంబునందు
వస్త్రముల గొంచు రాజన్య వసతి కరుగ 32.

తే. గీ. తమ గృహంబునకు వచ్చెడి తరుణమందు
రజకి చెంగట వసనాల రాజపత్ని
గనుచు ప్రశ్నించె నేరి వి వ్వనుచు సదియు
నమ్మ! యిది మంత్రిగారి వస్త్రమ్ము లనిన. 33

ఉ. ప్రాయ మదెంత? మంత్రిజయవర్ధను భార్యకు పిల్ల లెందరో
ఛాయగ నెంతపాటిదియొ సొంపగు కాంతలు విప్రులందు నే
చాయను గల్గరంచు పలుసారులు వింటినటన్న భూమిభృ
త్తోయజనేత్రితో రజకుతొయ్యలి యొయ్యన బల్కె నీక్రియన్. 34

ఉ. పిల్లలు లేరు ప్రాయమున పిన్నది చక్కదనంబు జెప్ప నా
వల్లనగాదు గాని యొక పల్కును జెప్పెద నాలకింపు డా
ఫుల్లసరోజనేత్రి గను పూరుషు డెట్టి శుకుండుగాని తా
తల్లడ మందు మన్మథుని ధాటికి నాగక జీవితాంతమున్. 35

ఉ. అవనితాశిరోమణికి నందమునన్ సరిపోలు నంగనల్
భావన జేసి చూడ సురపన్నగగారుడసిద్ధసాధ్యులం
దేవగ గానరారు వచియింపగ నేటికి బెక్కుపల్కు లా
భావిని గాంచ గౌగిళుల బట్టి సుఖింపదలంతురి భామలే. 36

క. వెళ్ళిన దాదిగ మన్మథ
భల్లం బనదగిన యట్టి పడతిని గని నా
యుల్లమున నుల్లముండదు
పల్లవపాణిరో! నిజంబె పలికితి జుమ్మీ. 37

తే. గీ. ఇట్లు నోరార వర్ణించి హేమ నదియు
చనెద తడవాయె సెల వీయు డనుచు బలికి

వలువ లన్నియు జేకొని వెలికి నరిగె
ఇట్టితఱి కన్నొలంగి యున్నట్టి నృపుడు. 38.

శా. ఆవాక్యంబుల నెల్ల సాదిసహితం బాలించి భూభర్త సం
భావించె న్మది నెట్లు గాంచినను హేమారూపమే దోపగా
నేవంభూతవధూశిరోమణియ యొందే నున్న వర్తించి నే
జీవింపగలనే క్షణం బయిన నిక్కీ! లోక మే మాడినన్. 39.

ఉ. అందును మంత్రిభార్యయట యామెను బొందగ నాకు శక్యమే
కుందుచునుండ నా తెగువకున్ జొఱబాఱిన బ్రాణముండ దే
మందు ప్రధాని రీతి కటువయ్యెడునే కయి వచ్చి మేకుగా
క్రిందుకొనెన్ మదీయరుచి క్రిమ్మఱ బూర్వపుమంత్రితోడనే. 40.

ఉ. వందురిలాభమా? రజకభామిని పల్కుపరీతి జూడ నా
సుందరియందచందములు చొక్కపుటిక్కని తోచుచుండె నిం
దిందిరవేణి నొక్కపరినేని గనుంగొని నిల్తునం చెదన్
కొందల మందె కాముకుల కోర్కెల కర్థము లుండ నేర్చునే. 41.

క. మరునా డుదయము మంత్రిని
కర మాప్యాయనముతోడ గాంచి కుడుపగా
నరుదేరుము మాయింటన్
జిరముగ వాంఛింతు విందు సేయగ నీకున్ 42.

వ. అని యాహ్వానింప రాజయవర్ధనుండు నాటి మధ్యాహ్నంబున
రాజసదనంబున కరిగె నప్పుడు. 43.

ఉ. రాజు ప్రధానియుం గలసి రాణియ వడ్డన జేయుచుండగా
భోజన మారగించు తఱి భూపతిహస్తము నడ్డి "వద్దికన్

మాజయు భార్య రే పెటులు మానక వడ్డన సేయు నిత్యమున్
భోజన మెక్కు నైనయెడ బొట్టకు బాధగదా సతీమణీ!" 44.

చ. అనుచును నవ్వుమోమున నృపాధము డాతని దిక్కు జూడగా
గని సచివుండు ఝల్లు మనగా నెద నుత్తర మీయలేక భో
జనము విషంబు గాగ నిముసం బట నుండగలేక నెట్లొ భో
జన మొనరించువానివలెన్ నటియించుచు నెమ్మనంబునన్. 45.

శా. దుష్టాచారుడ యెట్టిఘోరమున కీదుర్మార్గముం దొక్కితో
స్పష్టం బాయెడి నీమనోగతము నాసామీప్యమం దున్న యీ
కష్టాజీవకు రాకుమారికకు నై కల్పించి తీయెత్తు నో
భ్రష్టా! నీతను వేల యాముకోల గాల్పన్ భస్మమై పోవదో. 46.

ఉ. హేమను నాదు భార్య యన యీపుర మెల్లెడ వాదు లుంటచే
కామము నందియున్ గలియుగావని వెన్కకు జంకుచున్న వా
డామెకు నాకు నైన కథ నంతయు జెప్పిన మత్తుడీత డి
చ్చో మరియాదవీడి జెరచున్ గద యేమననౌనొ యంచెదన్. 47.

ఉ. కుందుచు నిట్లు నాకొన నకుంఠితపుణ్యావశంబె గానిచో
నెందుల కిట్టిమాట వెపడలించెద రిత్తఱి మీరు నోట న
న్నందుల కేని సత్య మగు నట్లొనరింపవలె న్గదయ్య మే
మందరమున్ త్వదీయచరణాశ్రితపక్షము వార మేనియున్. 48.

తే. గీ. భక్తిపూర్వకముగ పిలువంగ నలంతు
మీరు నాయందు ననురక్తి గారవంపు కని
డొంకతిర్వోడు రీతి నుటుంకరించి
పిలువ సంకీర్ణితాత్ముడై విభుడు బలికె. 49.

తే. గీ. అయ్యొ! మాటవరుసకు నేనంటి నింత
మాత్రికే పిల్లవలె నొక్క యాత్రపడుచు
భుక్తి కేగుట యన నాకు మోదమొదవు
నట్లె వత్తు మీయందలి యాదరమున 50.

క. అను రామకాంతు మాటల
జనియెను జయవర్ధనుండు సంతోషంబుం
గనినట్లు లభినయించుచు
మనసు మనసునందు లేక మల్లడి గొనుచున్. 51.

ఉ. తల్పము జేరి పొర్లుచును తత్కరణీయవిధాన మెట్లుగా
కల్పన సల్పువాడ నని గాఢవిచారనిమగ్నుడౌచు దా
నల్పుని మాడ్కి నుండ నిశియాటయు నయ్యెడ భోజనం బొగిన్
సల్పగ వృద్ధ పిల్వగ వెసన్ బలికెన్ జయవర్ధనుం డిటుల్ 52.

క. ఆకలి లేదు భుజింపను
మీకు వృథాప్రొద్దు పోవు మెసవుండన పీ
డోక ముసలామె తినుమ
నాన్న! కొలదిగ ననుచు బ్రార్థనము చేయుటయున్. 53.

తే. గీ. వినుచు నావాక్యసరణిని విభుని పుత్రి
జయుని కేదియో కష్టంబు సంభవించె
ననుచు నెంచి చేతనగు కార్యంబె యైన
కాని దీర్ప నెంచెను గాన దాను వచ్చె. 54.

వ. అట్లు వచ్చి కవాటంబు మాటున నిలచి యాయవ్వకు చె
ప్పుదానివలె నిట్లు వల్కె. 55.

క. ఇద్ధమతు లైన పురుషుల
కిద్దర సాధ్యంబుగాని దెదియో చెపుమా
వృద్ధవు నీ వెఱుఁగవె యీ
పద్ధతు లిక్కరణి మఱఁగ స్థలమా చలమా. 56

క. తేరా! తన భృత్యులు వా
రారా! పని దీర్ప నక్కరకు రాదగరా
వేరే భావింతురె వా
రౌరా! కృతకృత్యు లెట్లు లగుదురొ చెపుమా. 57.

క. అని వనజానన బల్కఁగ
విని జయవర్ధనుఁడు మదిని వీతభయుండై
యనె ముదుసలి పడఁతిం గని
విను మామూలాగ్రమేను వివరింతు నిటన్. 58.

ఉ. రాజును నేనునుం గలసి రాణియె వడ్డన చేయు చుండఁగా
భోజన మారగించుతఱి భూపతి హస్తము నడ్డి "వద్దికన్
మా జయు భార్య రేపెటులు మానక వడ్డన చేయు నిత్యమున్
భోజన మెక్కువైన యెడ బొట్టకు బాధగదా సతీమణీ!" 59.

చ. అని తనభార్యతో బలికి హాస్యయుతంబుగ నన్ను జూచె దు
ర్మనసుఁడు లోలబుద్ధి యని రాజు నెఱింగియు నస్మదీయగా
ధను వివరింతు నేని గలదా యనుమానము మానభంగమం
దని తలపోయ బాధ హృదయంబు కలంచి హరించి మించెడిన్. 60.

క. పిలువకపోవుద మనుకొన
నలతిగదా పిలువు మంచు నడిగినవానిన్

తలపడి పాకము నీవే
లలితముగ నొనర్తు వన్న రసహీనంబా. 61.

తే. గీ. అనుచు నేమేమొ బలుకబో నంతలోన
నుత్తరం బిచ్చుటకు సమాయత్త యగుచు
అసుగు లోకరెండుమూడు ముందిడగ హేమ
కలికిగతమయ్యె జయుని యాస్యంబు తొత్త. 62.

ఉ. చూచినయంతనే జయుని సొంపగు రూపము హేమ మానసం
బేచెడి మారజాలమున నేపుగ లాగెడి నాత్మ కంతలో
పూచిన పుచ్చపూవువలె పొల్పెసలారెడి చంద్రబింబమై
దోచెను వాని యాననము తోయజనేత్రికి యట్టి పట్టునన్. 63.

ఉ. ఆతని సర్వసుందరత కబ్బురపాటును గన్న తత్సతీ
చేతము కళ్ళెముల్ దెగుట స్వేచ్ఛను బర్వెడి యశ్వముం బలెన్
పూతచరిత్రునందు బడిపోయి యెటుల్మరలంగబోక య
ప్పాతలి రాకుబోడి వశమందున నుండకపోయె నట్టిచోన్. 64.

ఉ. ఎంతటి సోయగం బితని దెంతటి మాధురి వాక్కులందు నిం
కెంతటి శాస్త్రపాండితి యదెంతటి నీతివిశేషభావ మిం
కెంత యుదారతాగుణము మిన్నిటికంటెను సంతతంబు నే
చెంతన యున్న నోర్చుట విచిత్ర మసాధ్యము ధాత కేనియున్. 65.

సీ. దొంతిపండును మీరి తుఱగలించెడి మోవి
నొక్కింత గ్రోలుట యోష్ఠ ఫలము
వెడదయై కనుపట్టు వీని వక్షం బాన
కినవక్షోజముల్ పేసుఫలము

నవమన్మథుని బోలు నవయౌవనుఁడు వీని
తగఁ గౌఁగిలించుటే తనువు ఫలము
మురిపెంపు గరువంపు ముద్దుగుల్కెడు వీని
చెక్కిళ్ళ ముద్దాడ జీవఫలము
తే. గీ వాని యమృతోపమానమౌ వాక్యములను
విన్నచో నద్దియే వీనులున్న ఫలము
యిట్టి పురుషుని గూడంగ నింతు లెంతొ
పూర్వజని జేయుగా నలె పుణ్యములను. 66.

వ. అనుచు మదనకృతమదోత్కటయై కొంతవడి కామదపతి మంద
స్వరంబున. 67.

తే. గీ. ఇంతమాత్రపుపనికిన్నె చింత యేల
నన్నియుం జక్కఁపఱచెద నవనినాథు
భోజనమునకుఁ బిలువంగఁ బోవనచ్చు
లేచిభుజియింపఁజను నన లేచె జయుఁడు. 68.

ఉ. భీతి నొకింత వాసి స్మృతిఁబొందురు కన్గొనలన్ గనన్ ఫదా
చేతము నందు గోరు ధనచేటిక నుంచిన సుందరాంగు నీ
పూతచరిత్రు నీడ దలపోసితినే యని కుందు నింత కా
ర్యార్థతను న్నాత దేలుకొనునా? యని సంశయ మందు నెమ్మదిన్. 69.

చ. మెసవఁగఁ బోవ భోజనము మిక్కిలి వెక్కస మాయె నొక్కచో
మసలుట భార మాయె యుగమా! యని దోఁచు నిమేషమాత్రముం
బొసఁగదు నిద్ర కంటికిని బ్రాత్రిగఁ బ్రాల్కిక నేమి దోసమో
విసముగ దోఁచె నీరములు వీనుల శక్కవికేమి చెప్పినన్. 70.

ఉ. చల్లని చేతుల న్నిగుడజూపి సమస్తచరాచరంబులన్
మెల్లనదాకి కష్టముల మేన దొలంగగ జేయు రేవతీ
వల్లభు డేమొకో విరహబాధను గొందెడి హేమగాత్రిపై
భల్లనిభాంశుఘాతములు బాధిలపెట్టు నిదేమిచిత్రమో. 71.

ఉ. అండజయాన విప్రునిమాటల నాతని గాంచగ మెల్లమెల్లగా
సుందరి కొంతదూర మటు జొచ్చి కరంబు వడంక దేహమా
ముందున కేగలేక నిజమూర్ఖత నెంతయు తిట్టుకొంచు లో
గుందుచు నేగు దా వెనుకకున్ మఱి ముందున కంత వెన్కకున్.

వ. ఇట్లు కంతు సంతాపసంతప్తచిత్తయై యుండ. 73.

సీ. ప్రాచీదిశావధూఫాలభాగమునందు
దీపించు సింధూరతిలక మనగ
ఇంద్రాణి మెడలోన సొంగ్రమై గనుపట్టు
కాంతు లీను ప్రవాళఖండ మనగ
పూర్వదిగ్దాడిమీభూజంబు బీజసం
పద దోప పండిన పండనంగ
తిమిరంబు గాల్పగ దేవదేవుడు వేయు
పొడవైన నిప్పుల ప్రోవనంగ.

తే. గీ. కాకకులములు గాకల్లు గాము మేము
కాకులము రూపుమాపక కావు కావు
మనుచు రొద జేయుచుండ నయ్యంత పొడమె
తోయరుహబంధు డప్పుడు తూర్పుగిరిని. 74.

ఉ. అంబుజమిత్రు డాకసమునం దుదయింపకమున్నె లేచి కా
ల్యంబుల నెల్ల దీర్చికొని హాయిగ స్నానము చేసి యుత్తమా
శ్వంబు బొకదాని నెక్కి నృపు సన్నిధి కేగ మహీధవుండు నె
య్యంబున గారవించి యుచితాసనమున్ గనజూపి యిట్లనున్. 75.

తే. గీ. వినత యనియెడునాప్రతి విభు డితండు
వాస మితనిది కేయూరపట్టణంబు
దాని యధిపతి యార్యమయధ్వజుడు వాని
మంత్రి కొమరుండు వీనిని మదను డండ్రు. 76.

వ. అని తన దాపున కూర్చుండి యున్న జామాతం జూపి యన్యోన్య
పరిచయం బొనరించిన జయవర్ధనుండు మదనుని గాంచి యాదరం
బున నిట్లనియె. 77.

శా. ఏశాస్త్రంబుల నభ్యసించితిరి మీ కేశాస్త్రమం దాదరం
బేశాస్త్రప్రతిభుండ! తెల్పగదె నీకెవ్వారు పాండిత్యమం
చాశంసించిన మంత్రిసూనుడును గానాధీతి నాదంచు మీ
రేశాస్త్రంబుల నభ్యసించితి రటం చేపారి ప్రశ్నింపగన్. 78.

క. మదనున కిట్లను జయు డే
జదివితి వేదంబు జ్యోతిషంబును కొంచెం
బెదియో చదివితి గానము
మొదలగుకళలందు వేద్యముల నెల్లన్. 79.

ఉ. గానమునందె నేనెపుడు గాటపుసాధన జేసియుంటచే
గానను వేఱుశాస్త్రముల గాని, పరిశ్రమ జేసి యుంటచే
గానను మత్సమున్ బరుని గానకళన్ జయ మందనోపి నే
మానక దేశదేశముల మన్నన లందుచు సంచరింపుదున్. 80.

క. మదనుం డిట్టుగ నేమో
పదనగు గర్వోక్తు లాడ బ్రారంభింపన్
మదిలో జయుడును జింతిలి
తుద కెట్టులొ తెగి వచింపదొడగె నతనితోన్. 81.

తే. గీ. ఒకని మించెడివాఁడు వేరొకఁడు గలఁడు
నంత మెక్కుఁడ చదువుల కంచు బలుక
సహజగర్వాంధుఁ డైన యాసచివసుతుఁడు
కటకటం బడి యీర్ష్యచే నిటుల పలికె. 82.

తే. గీ. నేను జీవించియుండఁగా గానమందు
నొరులు గెలుచుట యను మాట యోటుమాట
ద్రవిడకర్ణాటులాదిగా దాక్షిణాత్యు
లెల్లరు నమస్కృతులు జేసి డిల్లపడిరి. 83.

క. నాగొప్ప నేను జెప్పుట
యాగంబని యెంచి యెందుకంచని యుడుగన్
వాగాడంబర మెంతగ
సాగించితివయ్య యిచటి సభ్యులు వినగన్. 84.

క. అను వాని మాటలన్నియు
విని జయవర్ధనుఁడు మదిని వింతయు కోపం
బును పొంది వీని నుపమిం
తన యణపగవలె సభను దలచి వచించెన్. 85.

ఉ. కాలము గొడ్డువోయెనె! ప్రకాశము నందరె తార లట్టులే
మూలను యున్నమాత్రమున పోవునె తత్ప్రతిభాప్రభావ మీ
పాళెముదానికే నిటుల బల్కఁగవచ్చునె? న్యాయ మానని
ర్మూలతనందు మీప్రతిభ పూర్వసమంచితమైన దంతయున్. 86.

క. గర్వము సర్వజనంబుల
కర్వము దైవంబు దాని కనుమతి నిడునే

పూర్వ మణంగ నేల? గరుడుఁ డ
ఖర్వం బగు గర్వ మడఁగి కమలాపతి చేన్. 87.

క. అన మదనుఁడు తల నూఁచుచు
పని లేదిక మీఱు శ్రమను పడకుఁడు వృథగా
ననునైనన్ రక్షింపుఁడు
కనియెద నవ్వాని శక్తి కలహమ్మేల్లా. 88.

వ. అను మదనునిపలుకుల నాలకించి జయవర్ధనుండు ప్రసన్నుండై క్రోధుండై యిట్లనియె. 89.

క. చేయింపుఁడు సభ రేపే
నాయొప్పినయంతవట్టు నయమున నేనే
గాయకుఁడ నగుదు సభకున్
నాయకు నేర్పరచి చెప్పుఁడు న్యాయము దీర్పన్. 90.

క. గెలిచినవారికి నన్నున్
గెలిచితి రీ రంచు వ్రాసి కేల్మోగిచి సభన్
పలుకగనలె మోమోటము
వలదించన మదనుఁ డంత వల్లె యటన్నన్. 91.

తే. గీ. ఒప్పె నాస్థానగాయకుం డొక్కఁ డుండు
పుడిని నేతో కన్న సంగీతబుధుఁడు కలఁడు
వీనినో లేక వానినో గాని పిలువ
బంపెదను మీకు నిష్టమే దంచు రాజు. 92.

తే. గీ. పలుక, పిలిపింపు డెవనినైన పనికివత్తు
రని జయుఁడు పల్కెఁ దగు సమయంబు గాన

మా గృహంబునకు విందు జామాత గూడి
భోజనార్థము రమ్మంచు భూపు బిలువ. 93.

తే. గీ. వెఱ్ఱిచిరునవ్వు మొగమున వెలయఁ జేసి
ఈదినంబున మామయల్లుఁ డేను గలసి
యింట భుజియింపవలె గాన నేఁగు దేర
వలను పడ దిప్పు డెప్పుడో వత్తుఁ గాక. 94.

ఆ. వె. అనెడు నృపుని పల్కు లాలించి యామాత్యుం
డెంతయేని మదిని సంతసించి
నమ్రభావ మానసంబున ద్రోణకంగ
బోయిరా ననుజ్ఞ నీయు డంచు. 95.

వ. ఇంటికిం బోయి యవ్వం జూచి. 96.

తే. గీ. వాని జామాత తాఁకచే వలనుపడక
రామకాంతుండు కుకువంగ రాఁడు గాన
తనయకుండగ ఖండింప గడఁగు మవ్వ
యనుచు భుజియింప నేగె నయ్యవసరమున. 97.

వ. హేమాయణ నెమ్మనంబున నిట్లుగ తలపోసె. 98.

సీ. జయు పేరు మును విన్న చలియించు దేహమి
ప్పుడు వానినే కాంచి పులక లొత్తు
పురుషసింహుని మును పరయ నోడెడి క్షమల్
నేఁడు వాఁ డరుదేర నిక్కి జూచు
తొలుత నాధీరు వాక్కుల కులుక్కి వీనులి
శ్వోళ లుబ్ధ వాక్సుధ గ్రోలి ద్రిప్పురు

ద్దైనను గా నిత్యంబు దలపోయు మతి యిప్డు
ఏని చింతను వీడి వెడల నోడు.

తే. గీ. ఎందు జూచిన నాతని సుందరతర
రూపమే గాని యన్యంబు దోప దకట!
యేమి జేయుదు నీతఁ డింకెట్లు నాకు
లభ్య మయ్యెడు? నెప్డు మేలౌనో! నాకు. 99.

సీ. ఏనాటికేనియు నానాథుఁ డనురాగవంతుఁడై
నోరార బలుకవలయు
నేనాటికేనియు "హేమ! రావే" యంచు
బలిమిమై కౌగిట బట్టవలయు
నేనాటికేనియు నే వెంచి నాతోడ
సరససల్లాపముల్ సలుపవలయు
నేనాటికేనియు బోనీక నన్నాతఁ
ముద్దులన్ గురిపించి మురియవలయు

తే. గీ. నట్టి భాగ్య మేనాటికే నబ్బునేని
దర్పకుని నేని పాదాన నన్నుగలను
పలుకు లివి యేల యాశౌర్యంబు నందు
నీతు నాకున్నె తోడి పూబోడు లందు. 100

ఉ. ఇంతకు బాధలం గుడిచి యెంతయొ ప్రేముడి విన్నవించిన
న్నాకాంతుఁడు ప్రీతిమై గనునో? కాదని పోవగ బల్కునో స్వచే
తోంతరమందు నన్నెటు సమన్వయముం బొనరించునో మదీ
యాంతర వృత్తిరీతి దెలియంగనుజాలడె? యేమొ? యక్కటా! 101.

ఉ. కాంతుడు వేడిన న్వినక కాటేయ నెట్టిన బెట్టునిమ్ము నా
పంతము నెగ్గనీక సుమబాణుడు వేచిన వేచనిమ్ము జ
న్మాంతరమందు నేని ప్రియు నాదరణంబున కాస్పదంబు నై
సంతసమందగా వర మొసంగి ననుఁ దరిఁ జేర్పు దైవమా! 102.

క. దరి జేరి యూతనికి మది
కరుగగ బ్రార్థింతు నన్ను కరుణామయుఁడై
యరసిన సరియే ధన్యను
విరసం బది యయ్యెనేని విసమే దిక్కౌ. 103.

వ. అనుచు నీరీతి ననేకప్రకారంబుల నెట్టులీతని బొందుం గాంచు
దాన నని బట్టరాని తమకమ్మున నమ్మానిని కుందుచుండ. 104.

సీ. బ్రహ్మచారులు వేదపఠనంబు చాలించి
సంధ్యవార్చగ సరస్తటుల జేర
పశుమందల పాదపాంసువు పట్టణ
సౌధజాలముల ధూసరము జేయ
గృహిణులు వాకిళ్ళ గృహములతో పాటు
నోదుగుచు లజ్జతో నూడ్చుచుండ
వారకాంతలు మించు వలపువేషంబుల
విటులకై ముంగిళ్ళ వేచియుండ
తే. గీ. పద్మినీకాంత యపరదిగ్భామగూడ
నేగుచున్నాడు ప్రియు డంచు నెంచి మదిని
కుందున న్ముఖము ముడిచికొనె ననంగ
చేరుకొనె సూర్యు డస్తాద్రిశిఖరమునకు. 105.

ద్వితీయాశ్వాసము
సమాప్తము.

జయవర్ధనుఁడు.

తృతీయాశ్వాసము.

తే. గీ. విమలకిరణంబు లనియెడు వెండిగొలుసు
బింబ మను కుంభమున ముడిపెట్టి వేల్పు
లమృతసాగరమందుండు నమృతరసము
చేదుచున్నా రనఁగ శశి చేరె బ్రాచి. 1.

ఉ. ఆసమయాన హేమ హృదయంబున శాంతి రవంత లేక నా
యాసము నంది చేయదగునట్టి యుపాయము లేమటంచు చిం
తాసముదగ్రచిత్తయయి తాలిమి నంది యొకింత కంత వృ
ద్ధాసవిధంబు జేరి వనితామణి మెల్లగ నేమొ చెప్పఁగన్. 2.

ఉ. ఆదర మొప్పఁగా ముసలి యాజయవర్ధను చేరి యిట్లనున్
భూదివిజోత్తమా! విరిగె బోటికి చేతను కంటకంబు నా
ర్త్రాదుల గూరగా తరుగు తత్తరమందున దాని చేయఁగా
కైదువు నొండు జేకొని తగన్ చనుదెమ్మనె కొమ్మ నిన్నొగిన్. 3.

తే. గీ. అవ్వ యిట్లుగ వివరించి యాత్మయందు
నేమి దలపోసెనో గాని యెందొ పోయి
పండి నిద్రించె; నింగితప్రాజ్ఞు లెందు
దెలిసి దెలియనిచందాన మెలగుచుండ్రు. 4.

శా. సౌధాగ్రంబున నొక్కచోట గదిలో సౌందర్యరాశీకృతన్
పాథోధిప్రసవప్రభూతరుచిసంప్రాప్తిన్ చలన్నేత్రి దృ
క్సాధిష్ఠం బొనరించి బ్రాహ్మణుఁ డనంగక్లాంతుఁడై నిల్వఁగా
సాధారాధరనీలవేణి చిరున వ్వాస్యంబునన్ దోఁపఁగన్. 5.

క. పర్యంకము జూపింపుచు
నార్యా! దయచేయు మిట్టు లనుచును సువచః
పర్యాయంబున బల్కుచు
మర్యాదగ దాను లేచె మానిని యంతన్. 6.

వ. లోఁ జని జయవర్ధనుం డుచితాసనంబున గూర్చుండి దీనవదనంబు
తేటపడ నప్పద్మేక్షణ నీక్షించి వక్ష్యమాణంబుగఁ బలికె. 7.

క. ఉపకృతి చేయం బూనిన
నపకృతి యిందెదురయ్యె నయ్యయ్యో సతీ
చెపుమా యోకరమున ము
ల్లిపుడున్నదో హేల దీసి యేగెద నన్నన్. 8.

వ. సుందరమందస్మితవదనారవిందం బించుక క్రిందకుం వంచి సిగ్గు
వెన్కకుం దిగలాగ నెట్టకేలకు గజరాజగమన యిట్లనియె. 9.

క. కరమున గాదది విషగుళి
సరమర లేకుండ వేయు నంగజు శరముల్
విరిగెను హృదయంబందున
తరుణీమన్మథులు మీరు తగునే తడయన్. 10.

చ. కరమున నున్న రత్నమును గన్గొనలేక సుమారమందున
న్మెరయుచు నున్న గాజున కమేయప్రయత్నము లెన్నియేని నే

సరయుచు నష్టకష్టముల నంది నిరాశను జెందు మూర్ఖనై
కరము కృశింతు నిక కరుణ గావవె సత్వర మార్యసత్తమా! 11.

ఉ. మీ దగు చిత్తమందున నమేయముగా ననుమాన ముండు మీ
పాదము లాన నే నిజము పల్కెద మీరలు శ్రద్ధ సాంతముగ్
నాదు చరిత్రము న్వినియు నా దగు శీలము జర్చజేసి యా
మీదను జేయగా దగును మీ కెటు దోచునొ యట్టి కైవడిన్.

చ. కల దొక పట్టణంబు భువి కంకణనామము దాల్చి భాసిలున్
పొలుపుగ నప్పురిం గలుగు భూవిభు డొక్కడు సూర్మయధ్వజుం
డలరెడు సర్వమానసము లాతని ధర్మపథైకపాలనన్,
కలిగితి నొక్కతె న్సుతను కష్టపరంపర లెల్ల గూర్పగన్. 13.

వ. ప్రకృతికాత్మజాత నగుటం జేసి మదీయపితరులు గారాబంబున బెంచుచు సంగీతశాస్త్రాభ్యాసముం జేయింప నిశ్చయించి, కలాధరుం డనియెడు నొకానొక విప్రుం బిలిపించి, తత్సన్నిధానంబున మంత్రిసుతుం డైన మదనుం డనునాతని జతపరచి నన్ను న్నియోగించి రంత. 14.

క. మదనునకు నాకు మదిలో
వదలక మైత్రింబు పెరిగె వయసును విద్యా
పదవులు వర్ధిల్లినటుల
సదయహృదయ! విన్నవింతు సత్యము జమ్మీ. 15.

తే. గీ వానియందున నాకున్న భావ మెన్న
సోదరాత్మక మైన దో సుందరాస్య!
అతనికిని గూడ నట్టులే యనుచు నేను
దలచుచుండెడిదాన నద్దానిమీద. 16.

క. ఒకరిని విడువక నొక్కఁడ
డెకసక్కెము లాడుకొనుచు నెక్కాలంబుఁగన్
పరికరముఁగ వల్లె వేయుచు
సకలంబును నేర్చినాము సంగీతంబుఁగన్. 17.

క. ఇట్టుల కాల మరుగ జూ
పట్టంగను నాదు మేన పటుతారుణ్యం
బెట్టులొ గని నాతండ్రియు
కట్టడ గావించె నుండఁగా సంతిపురిన్. 18.

ఉ. ఆ దిన మాదిగా మదను సఖుల! నైనను గాంచలేని త
ద్వేదన నాటినాటికిని వీడగ హాయిగ కాలమెద్దియో
మాదిరి నెట్టుచుండ పదిమాసము లేగిన యొక్కనాఁడు నా
కాదరదీనతల్ తెలుపునట్టుల యంపెను వ్రాసి పత్త్రమున్. 19.

తే. గీ. అట్లు మదనుండు వ్రాసి నాకంపినట్టి
కమ్మ యిది యంచు బల్కి యాకల్కి యిచ్చి
నమ్మినట్టైన దీనిచే నాదు శీల
మెట్టిదై యుండునో మీకె యెఱుఁగ నౌను. 20.

తే. గీ. కాని యెట్టు లున్నదో నాదు కర్మఫలము
విధియు నేరీతి మీకు దోఁపింపదలచి
నాఁడొ! యంచు దీనాస్యయై నాతి పల్క
జయుఁడు మొదలిడె పత్త్రంబు చదువ నిట్లు. 21.

చ. "అతులితదివ్యభోగవిభవాంచితరాజతనూజకున్ బుధ
స్తుతమతితోడి పండితుని శోభిలు బాలకు చంద్రలేఖకున్

ప్రీతి యను మాట లేని గుణపావనికిన్ భువనైకమోహనా
ద్భుతసుకుమారికి న్విమలధర్మిణి కియ్యది హేమకన్యకున్. 22.

ఉ. కంటికి కానరాకునికి గర్వ్వయిపోయెను నిన్ను జూడ వా
ల్గంటిరొ! యేమి జెప్పుదును గానము సాధన జేయబూన నె
న్నొంటనె సంచరింతునని వేరుగ జెప్పగనేల? దీనినిన్
వింటివె? భోజనంబు కడు నెక్కుసమా త్వదధీనచిత్తతన్. 23.

తే. గీ. నాదు హృదయంబు నీయందు నాటికొనియె
సిగ్గు విడనాడి నీతోడ జెప్పుచుంటి
నొల్లకున్నను నాప్రాణ ముండదింక
ప్రత్నమైత్రింబు నైనను పరిగణింపు. 24.

తే. గీ. ప్రతిదినంబును నాకు సంబంధశతము
వచ్చుచుండుట నాతండ్రి వచ్చినన్ను
పెండ్లి కంచను బలవంత బెట్టుచుండె
నాశ నీపైన నుంటచే నాగియుంటి. 25.

వ. నీవు నన్ను సోదరునిగా భావించు టెఱింగి. 26.

ఉ. ఇంతకు పూర్వమందున మహీయహృదంతర భావ మంతయు న
చెంతను దెల్పగన్ వెరపు జెందుచు మానితి నిప్పు డన్న యీ
వంతయు భీతి లే దబల! బాగుగ నాపయి గోపగించి చిం
తింతువుగాని యీ పనికి నెక్కుడు చేసిన దేమి నన్నుగా! 27.

ఉ. వచ్చిన మేలె గాని యిటు చందురు బాధకు నోర్వజాల నీ
వెచ్చని గాలి నాతనువు వేపుచు నున్నది వేమిజేసినన్

మెచ్చవగాని యో తరుణి! మేనను బ్రాణము లుండుదాక నే
మెచ్చ త్వదన్యసుందరిని మీదట నీ దగు చిత్త మొట్టులో. 28.

తే. గీ. పత్త్రి మైనను వ్రాయు మో పద్మనయన
మిత్రహత్యయు నీ నె త్తిమీద బడుటగా
నీదు కెమ్మోవిరుచులను నేను గోనుటగా
కాంచి సంతోష మందెద కనకవల్లి. 29.

వ. ఇట్లు త్వత్ప్రియమిత్రుడు మదనుడు” అని జయవర్ధనుండు లేఖం జదువుట ముగింప మరల నారాజముఖి యిట్లనియె. 30.

శా. ఆ లేఖన్ తుదికంట జూచి కడురోషాయత్తచిత్తంబుతో
నాలో నే మిది వీని కిట్లు గలిగెన్ హా యిట్టి దుర్బుద్ధి యం
చాలోచించి పిచిత్రి మంది యెటు జేయన్ లేక మూఢాత్మనై
ఏలీలన్ లిఖియింప నే మగునో వా డిప్పట్ల నం చీగతిన్. 31.

తే. గీ. ఎదుట బడి వాని కెట్లైన మదిని మార్పు
జేయుట సమంజస మటంచు చింత జేసి
స్నేహబలమున నిట్లుగ సాహసించి
వ్రాసి యంపితి మరలను పత్రి మొకటి. 32.

వ. “శ్రీమద శేషబుద్ధిమదగేసరుం డైన మదనమిత్రునకు కృతానేక నమోవాక్శోభయుకుశలోపరి హేమమారుణ వ్రాయు విశేష మెట్టి దనిన. 33.

తే. గీ. నీవు వ్రాసిన పత్రిక నేడు చేరె
నందుం గల సంగతుల నెల్ల నరసికొంటి

నీదు విపరీతబుద్ధి కన్యా! దురంత
తాపసంతతి వేగ మత్స్వాంతవీధి. 34.

క. అయినది యేదో యైనది
నయమున మాయు నిశీథ మైన నాటున రేపే
హయశాలవేదిమీఁదకు
దయచేయుము పూలవనికి దరలుద మచటన్. 35.

క. అటుపైని మాటలాడుద
మెటు వీలగు మనకు నటుల నేమియు మఱి నీ
వటులిటులంచని వ్రాయకు
మిటపై విరమింతు జేయు మీవును నటులే.'' 36.

తే. గీ. అనుచు లిఖియించి యంపె నే నవనిదేవ!
వలయు సన్నాహ మంతయు వలనుపఱచి
యంతిపురమును దిగవిడి యరుగుదెంచి
మిమ్ము వానిగ భావించి మేలుకొలిపి. 37

వ. పుష్పవనంబునకుం బయనించుచుండ నింతలో నిశాటవాహినులు వెన్నంటి తఱుమ మహాభయంబున యథేచ్ఛం బోనిచ్చెడి మన యశ్వరాజంబుల వేగంబున కోడియును, భానూదయసమయంబు వరకును మనల వెన్నాడి ప్రయోజనంబుం గానక వదిలివేయుట లాదిగా గలుగు యావద్వృత్తాంతంబును త్వదంతఃకరణగోచరంబే గదా. 38.

చ. అన విని హాసచంద్రిక నిజాననమందున దోప భూసురుం
డనియెను శంఖనాదనిభమైన స్వరంబున నిట్లు పొందుగా

వనరుహపత్త్రలోచన! యభావవిరక్తిని యిట్లు పల్కితే
విను మత శిష్యురి న్వెలసె వేగమె చెప్పుమ తోడితెచ్చెదన్. 39.

ఉ. వానికి నప్పగించి నిను భవ్యచరిత్రుఁడ నాదు నంచు నే
నేనియు చెప్పఁబోఁగ యలివేణి సగద్గదకంఠరావమై
తా నను ప్రాణము ల్విడిచి తప్పక ముందుభవంబునందు నిన్
మానక పొందెదన్ పతిగ మామకవాంఛ నిరాకరించుచోన్. 40.

ఉ. జలనిధి సాక్షిగా తరణిచంద్రులు సాక్షులు గాఁగ వేదముల్
కులగిరు లెల్ల సాక్షులుగ కోయిల సాక్షిగ సాక్షి గాఁగ బూ
విలుతుఁడు విన్నవింతు విన వే; భవదంఘ్రుల యాన వానిని
న్కలనయిన న్వరింప నిది గట్టిగ నమ్ముఁడు పెక్కు లేటికిన్. 41.

చ. అనవుఁడు విప్రసూను మనమందున వాటముగాఁగ నేయు న
మ్మనసిజ తీక్ష్ణబాణకృతమర్మవిదారణబాధ కోపమిన్
వనరుహనేత్రవంకఁ గని పల్కదొడంగెడి నిట్లు "నాయెడన్
మనమున నన్యథా గనకుమా! యనుమానము మాను మానినీ.

చ. తనకుఁగ తాను వచ్చి వనితామణి కోరిన నొల్లకుంట కే
నన శుకమౌని నాకొకో? ప్రవరాఖ్యుఁడనో జనకాత్మజావిభుం
డనో? భవదీయమానసదృఢత్వపరీక్ష నొనర్ప నెంచి సు
మ్మనయము నట్లు పల్కి వెత లందగ నీమతి జేసితిన్ చెలీ. 43.

చ. అనఁగనె యప్పుడంతి శిర మల్లన గాల్కొని సిగ్గు వంపగా
గనుగొను చోరచూపులను కాంతుని పయ్యెదకొంగు చేతితో
బెనచుచు గాలియంగుళిని పృథ్విని రాయుచు విన్నబోయి యే
మనకయె నిల్చి తద్వనిత మానస మెన్నగ మెచ్చె బాగదా. 44.

తే. గీ. పల్లవాధరి ప్రాణాలు పల్లవింప
నంచనడకల మెల్ల నాయకుని జేరి
దాచియుంచిన మందారదామ మతని
కంఠసీమను వైచె నుత్కంఠ మెఱయ. 45.

క. దిగ్గన లేచి జయుడు కే
లొగ్గుచు దరి జేరదీసి యొండొక మాలన్
దిగ్గజయానకు వైచుచు
బిగ్గ కవుంగిటిని జేర్చె వేవేగముగన్. 46.

వ. అంతట లజ్జ లజ్జపడి పజ్జల కోసరిల్ల నత్తలోదరి చిత్తజవికారంబున నత్తమిల్లి బిత్తరిజూపుల జూచుచు జక్కవల హసించి నిక్కి పిక్కటిల్లి క్రిక్కిరిసిన చన్నుబ్బల నక్కంజజాన్వయజాతు నక్కున నెక్కొడి సోక్కుడి భారం బాతని యంద నిడి మోము పై కెత్తి మోముం జూచుచు మోవిపానకం బాను భారం బాతనియంద బెట్టి, నాల్గు కెల్లంకుల నాలోకించు రీతిం జూచుచు వాల్గంటి గీల్గంటు వ్రేటుల గాటం బగు పాటవమున నాటజేయు కైటభమర్దనుని యాదట నెప్పుతుఱిం డాగక వాటము జూచి తాటోటుజేసి తాటించిన కోలలో నెయ్యన నొప్పు నప్పారుం డోటువడి యప్పాటలగంధి మనోరథంబుల నెల్ల క్రమంబున నిర్వర్తించె నప్పుడబ్బోటికి. 47.

ఉ. చందురు వంటి మో మపుడు చల్లబడెన్ విడిపోయె వేణి త
ద్బంధితపుష్పమాల కడు వాడెను వీడెను నీవిబంధనం
బిందునిభాస్యయు న్నలసె నింత చలించెను బల్లవాధరం
బందె నఖక్షతాంకములు నందజయాన పయోధరంబులన్. 48.

వ. అంత కొంతకుం దెప్పిరిలి యత్తన్వంగి తాటంకాంతతరంగితాక్షి యుగళంబుల నప్పళించుచు మెల్లగ నిట్లు పలికె. 49.

తే. గీ. పొలతులకు సిగ్గు వెలలేని భూషణంబు
దాని విడనాడి యిట్లు మీ దాపు జేరి
వదరియుండిన తొందరపాటు వేఱె
దలప వలదని ప్రార్థింతు ధరణిమదన. 50.

ఉ. నావుడు మందహాసవదనంబున దానికి నుత్తరంబుగన్
భావన సేసె నేమొ యటువంటిది గానియెడన్ నిరుక్తికం
బావనజాక్షి జేరి బిగియార కవుంగిట జేర్చి చుంబనం
బావగ జేయునే? ప్రియులహావము లిట్లుగ నొప్పు నేమొకో. 51.

తే. గీ. ఇట్లు లానంద మంతంత కినుమడింప
తనుల మఱచుచు,నంతలో దరలి మరల
సరసవచనాల నాడెడు సమయమందు
ననియె నుల్లాసమును పీడి యతని కామె. 52.

సీ. మదను డీపురి జొచ్చి మసలుచున్నా డంచు
వాకుచ్చి రేమిటి? వాని కిందు
గానశాస్త్రమునందు కదనంబు సల్పెడి
వారలున్నారె? యీయూరియందు
బంధుత్వ మేమైన బరగియుండెనె? యేమి
తీరికెట్లయ్యె నీతీరు తిరుగ
నేనిందు నుంటినంచె ల్లైన గుర్తించి
ఇత వీని నిటకు బంపించె నేమి

తే. గీ. కరుణఁ జూపక యున్న నో కాంత నీవు
కష్ట మేదైన మనసు నైన కల్పనంబు
చేయు నేమొకో? యంచు నా చేతమందు
సంతతము తోచుచున్నది సంశయంబు. 53.

క. నావుడు జయుడను నారా
జీవదళేక్షణను గాంచి చిఱునవ్వున "యీ
భూవిభు జామాత యగుట
డా వచ్చెను మదను డిట కుదాత్తత నొప్పఁగన్. 54.

క. మదనుఁడు పసి బలి కసి ప్రి
ల్లదముల విని కూడఁగొంచు గర్వపు బల్కన్
మదమును విడువక యటులే
వదరఁగ నాలించి కినిసి పల్కితి నిట్టుల్. 55.

క. చేయింపుడు సభ నేనే
గాయోపిన యంత వట్టు నయమ్మున నేనే
గాయకుఁడ నగుదు సభకున్
నాయకు నేర్పరచి చెప్పుడు న్యాయము దీర్పన్. 56.

ఉ. నా వినిని విన్నబాటు వదనంబున దోఁపఁగ తోయజాక్షి భూ
దేవకుమారునిం గనుచు దేవరశక్తి నెఱుంగ గాని త
ద్భావజనామముతో సరిగ భావన సేసిన బోలె నియ్యసం
తావలయంబునన్ గల జనంబు త్రికాలములందు నేనియున్. 57.

క. స్వరముల కల్పనచాతుర్
నెరవుల లలితంపు కూర్పు నేర్పున ఘనునా

సరిజేసి పల్లవాదుల
నరసి నుతింప దర మూనె? యంతటిలోనన్. 58.

క. ఆతని తోడను బోరుట
యేతన్మాత్రంబె? తలప నేకైతవమే
నూతగఁ గొని విరమించుట
యే తగినవిధాన మంచు నెంచెద బుద్ధిన్. 59.

వ. అనుచు జెప్పంబోవు నప్పార్థుంబోడిం గని మోమున చిరునవ్వొ
లయ నాజయవర్ధనుం డిట్లనియె. 60.

క. జయ మేరికి చేకుఱు నప
జయ మెవ్వారికి నటంచు జర్చింపంగన్
జయమున నొక్కని సొమ్మా?
భయ మెందుల కిందు ముందు పర్వేందుముఖీ. 61.

క. రేపావాకిట సభలో
ప్రాపితఘనయవనికాంతరాళవ యగుచున్
మాపాటల నాలింపుము
లోపంబుల నెన్నవచ్చు లోలమృగాక్షీ. 62.

వ. అనిన. 63.

క. అంభోజనయన యిట్లను
సంభావితసకలశాస్త్రసారులు మీరా?
జృంభించి దోసగు లెన్నుట
డింభకము గని గ్రుడ్డు నవ్వు తీవి దలిర్పన్. 64.

వ. అని వారలు చమత్కారవచనంబుల జర్పింపుచుండ నింతలో. 65

ఉ. కొక్కొకో కొక్కొరో యనుచు కోళులు కూసెను వీచెమందతన్
చక్కనపున్ సమీరములు తమ్మికొలంకుల తేలి యాడుచున్
చుక్కలు నొక్కటొక్కటిగ సురిక్కెను; తిట్టగ సవ్యదంపతుల్
జక్కెరవింటివాని వెడసాయకపంక్తికి జిక్క కాలమున్. 66.

ఉ. తేనియతిండి బంధనము దీఱెను కంజము లెల్ల విచ్చుటన్
మానుగ తత్సహస్రకరమండలి బర్వగజేయు సూర్యునిన్
మానిసతీలలామ నవమాసము నించిన పాతకుండగున్
వీనిని గాంచగూడ దని వేగమె వంచె శిరంబు కల్వయున్. 67.

తే. గీ. జయుడు స్నానాదులం జేసి చలువవలువ
లను ధరించి వీణను దెచ్చి రాగరసము
విన్నవారల నెల్ల స్తంభింపజాలు
రీతి బాడి సాధక మాచరించి మించ. 68.

క. సంతసము సాధ్వసంబును
సంతృప్తియు నంది హేమ సంధించెడి న
త్యంతము ఘను లుభయులగుట
నంతఃపురి కేగి గాన మాలింపంగన్. 69.

క. జయుడును సాయంకాలము
పయనం బాయత్తపరచి పంపుచు హేమన్
హాయ మొకదానిని జేకొని
రయ మొప్పగ రాట్సభాంతరంబున కేగెన్. 70.

ఉ. కొందరు వేదపండితులు కొందరు కేవలశాస్త్రవేత్తలున్
కొందరు గాయకుల్ మరియు కొందరు నిశ్చలదైవవిజ్ఞులున్
సుందరకావ్యకర్తృతులు జోదులునింక ననేకమాన్యులున్
మందిరమంటపంబున సముచితరీతి నలంకరింపగన్. 71.

ఉ. ఆసభయందు గల్గు ప్రజలందరు దిగ్గన లేచి మ్రొక్కగా
నాసచివోత్తముండు మరియాదగ దాను నమస్కరించి రా
నాసమమాన భూపతి సమంచితరీతి జహూకరించి య
వ్వాసన మొందు జూప వినయంబున జేరి వసించె దానిపైన్. 72.

ఉ. అందల మెక్కి హేమ చని యంతిపురంబున రాజపత్నిచే
బొంది విశేషగౌరవము భూపతిపత్ని సుతాసమేతయై
యందొకచోట జేరి తగునాసనమం దుపవిష్టయై మహా
నందము గూర్చె వారి నయనంబులకున్ నిజరూపసంపదన్. 73.

తే. గీ. జయుడు మదనుండు వచ్చి యాసభకు మధ్య
వేదికాంతరమున నుపవిష్టులౌచు
వీణలం గొని తంత్రుల వేడ్కతోడ
మేళవించిరి ప్రార్థనల్ మిన్నుముట్టె. 74.

చ. తదుపరి రీతిగౌళ యటతాళపువర్ణము మూడుకాలముల్
మదనుడు వీణపైని మృదుమార్గమునన్ రుతిసేయ జూచి సొం
పొదవగ దానినే జయుడు పూర్తిగ బల్కగ జేసి యంత దా
మ్మొదలిడెనొక్కరాగ ముదిమోదమున న్మదనుండు బల్కియున్ 75.

క. రాగము సౌరాష్ట్రింబున
వేగముగా స్వరము నెరపు వేయుచు నెలమిన్

"శ్రీగణపతి సేవింపరె"
నాగను కృతి బలుక జేసె నయమున దానిన్. 76

వ. జయవర్ధనుడు జేతోమోదంబున వాయించి "సరసీరుహాసనప్రియే"
యంచు కృతిని "నాట" యారంభించి భైరవ్యాదిరాగంబులును
పలికింపజేయ దత్తదనుసారియై మదనుండు గ్రిమ్మర. 77.

క. "బాలా గోపాలా" యను
మేలౌ నొక కృతిని వేసె మించిన మదితో
నాలాపనాదు లీనుచు
నాలో ముక్తాస్వరంబు నంతట నెరవున్. 78.

క. దానిని వాయింపం గని
మానసమున జిన్నవోయి మదనుం డటుపై
తానము నవరాగంబుల
వీనుల కింపొదవ జేసె వీణియ మీదన్. 79.

తే. గీ. అదియు వాయింప గనుగొన్న మదను డంత
వీణలం దీసి గాత్రాన వేడ్క బాడ
బాగుగా నుండునం చెంతు భావమందు
ననిన నల్లైన గానిం డటంచు జేసె. 80.

ఉ. అంతట తోడిరాగమున నాలపనం బొనరించి పిమ్మటన్
సొంతముగా నొనర్చి కృతి సొంపుగ బాడిన వర్ధనుండు వా
వింతగ దాని కే నెరవు వేయుచు సుస్వర మెల్ల నంటగా
నంతట వెంబడి న్మదను డాహిరిరాగము పాడి దానిలోన్. 81.

వ. గ్రహప్రస్తారాదులం జేసి "కృష్ణ! మాం పాలయ రే దను జాంతకా" యటంచు షట్కాలపల్లవిం బ్రారంభించి, విషమాంతరగతి మార్పుల యెత్తుగడల ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్థ కాలంబుల నటిపై కాలంబాన శక్తిచాలక మారాడవయ్యె. నట్టి యవసరంబున జయవర్ధనుండు. 82.

క. మెల్లగ షట్కాలంబుల
పల్లవి దా మొదలుపెట్టి పాడగ మదిలో
పల్లవితు తాట బ్రేక్షకు
లెల్లరు గనన్నైరి బొమ్మ లేమోయనగన్. 83.

వ. అట్టియెడ మదనుండు లేచి, వినయంబు మెఱయ నిట్లనియె. 34.

ఉ. వందలు వేలు గాయకుల వాదుల బాడితి నెప్పుడున్ జయం
బందితి నారుకాలములయందును పల్లవి పాడ గల్గువా
డెందును లేడు నేనె యిటు లెట్టులొ పాడెద నాల్గుకాలముల్
విందయి దోచె కండ్లకును వీనుల కిప్పుడు నేమి చెప్పుదున్. 85.

క. నారదుడో తుంబురుడో
శారదయో వృష్ణికులజనత్యాపతియో
ధారుణి జయుడై పుట్టెను
గారణ మేదేని గల్గు కతమున నిట్టుల్. 86.

క. అని మదనుడు వడి జయవ
ర్ధనునకు సాష్టాంగ మిడియె ధన్యుడ ననుచున్
జనకరతాళరవమ్ములు
మిను ముట్టెను దిశావకాశ మేదుర మగుచున్. 87.

సీ. బ్రహ్మదేవునితోడ బగఁగొని వేదాలు
స్వస్తిగాఁ జెప్పంగఁ జాలువాఁడు
శేషాహితో వాదు సేసి వ్యాకరణశా
స్త్రమునందు గెల్వఁగాఁ జాలువాఁడు
తర్కశాస్త్రాంభోధి తరియించి నిల్చిన
గౌతమాదుల నోర్వఁ గల్గువాఁడు
గానాబ్ధి నొక్క గుక్కఁగఁ గొన్న తుంబురా
దుల నాదమున దూల్పఁగలుగువాఁడు.
తే. గీ. భూరిపండితసమితికి భోజపతియు
రాజ్యపాలనయందున రామరాజు
నని జనంబులు కొనియాడి రపుడు ప్రీతి
నున్నవియు లేని గుణముల నన్ని జేర్చి. 88.

వ. ఇంకను జయవర్ధను నెరుంగని మరికొంతమంది. 89.

ఉ. ఆమృదుగాన మామధురహావము లాసరసంపు భావమా
కామితమార్గగామి యగు గాత్రజవంబున సొంపు నింపు లా
తామరసారిసన్నిభముదప్రదరూపము పాండితీమహం
బేమహనీయపండితున కేనియు గల్గునె లెక్క కెన్నఁగన్. 90.

చ. అనితరసాధ్యుఁ డైన మదనాహ్వయు డెక్కడ? సామమందు బ్రా
హ్మణుఁడు శిత డెడ నంచు మనమందు దలంతుముగాని యిట్టి స
ద్ఘ్నను డని యెంచబోము భళి! ధాత కె వంకల బెట్టజాలు నీ
యన యని మెచ్చికొంచు జను లందఱు నేగిరి యొక్క రొక్కరై.

చ. వనకరు డేగ బూర్వదిశ కెల్లలపోయెను పద్మినీసతి
మణివదనంబు సొరు చెద మందసమీరతరంగసంక్రులన్

వనజముఖీలలామలను భర్తల రాకల తొందరించె కే
గెను మరు డైదుతూపులను గీటుచు ధాటిగ మాటిమాటికిన్. 92.

వ. అట్టి సమయంబున క్రమక్రమంబుగ జరుగుచున్న ప్రస్తావనవశం
బున జయవర్ధనున కామదనుం డిట్లుగ జెప్పదొడంగె. 93.

చ. ఇచటికి నాల్గుయోజనము లేగిన యంతట గల్గు కంకణం
బచటి పురాధినేత కలరారెడు ముద్దుకుమార్తె మేలుమేల్
సుచరిత చారిమంబు సురసుందరుల న్దలదన్నుజాలు న
న్వాచనముకన్న వేరె యిటు వర్ణనజేసి వచింపనేటికిన్. 94.

తే. గీ. అట్టిజగదేకసౌందర్య ముట్టిపడెడి
కలికిమిన్నయు నేనును కలసి మెలసి
యల కళాధరుడను నొజ్జ నాశ్రయించి
గానశాస్త్రము నంతయు గఱచినాము. 95.

క. ఆమెయు నన్నుం గన్నను
ప్రేమించును సోదరుండురీతిని నేనా
సామజయానను గాంచిన
కామంబున మాటలూరి కగ్గుచునుందున్. 96.

ఉ. అంతట నామె మేన గనవచ్చెడు యౌవనచిహ్నముల్ మహీ
కాంతుడు భార్యనుండి విని కాంచియు దానికి నుత్తరంబుగా
నంతిపురంబు జేర్చె నపు డామెను గాంచగ వీలులేక నే
నెంతయొ బాధనంది సహియింపగలేకను తుచ్ఛబుద్ధినై. 97.

ఉ. నాదు నవస్థ గూర్చి కడు నమ్మిక జాలియు బ్రేమ గొల్పు న
మ్మాదిరి పత్రిక న్నిలికి మానిని కంపితి దాని గాంచి యా
గాదిలి పూవుబోడి మది గాంచెనొ జాలిని లేక యేమిగా
నాదృతి జేసెనో? యొసగ నవ్వల నాకిటు లుత్తరంబిడెన్, 98.

తే. గీ. అనుచు బల్కుచు లోగిటి హంసయాన
యంపియున్నట్టి పత్రము నందజేసె
జయుడు సాంతము దానిని చదివి చూచె
నందు నాహేతు వాక్రుచ్చినట్లు యుండె. 99.

క. ఆయమనసనాటికి నొక
గాయకు జేతెర నాడె గానమునందున్
మాయయ యొక సభ గూరిచి
పాయక నన్నందు పూర్చె ప్రారబ్ధమునన్. 100.

తే. గీ. ఆ మరుదినంబు సూర్యోదయమున జాచె
నంతిపురమున గనగరా దబల జాడ
"హా" రవము లెల్ల చోటుల నాక్రమించె
నేమి జెప్పుదు ముదుసలిభూమిజాని. 191.

క. వెదకించిరి వెదకించిరి
వెదకించియు వెదకి వెదకి వేసారిరి యూ
మదవతి సంగతి సుంతయు
నిది యని దెలుపంగజాల రెవ్వరుగూడన్. 102

చ; కుడువరు భోజనంబు దమకూరిమిబిడ్డను బాయు బెంగచే
గడవలకొద్ది నశ్రువుల గార్చుచునుండెద రెట్టివేళలం
దొడయడు రాజకార్యముల నొల్లడు నేమియు జెప్పబోడిటీ
గొడవకు గొంత కారణము క్రూరుడ నేన యటంచు గుందెడిన్. 103.

చ. అది యటులుండనిం డిపు డిదంతయుగూడను దెచ్చి నెత్తిపై
పదిలముగాగ నాకు నిడె బాపపులోకము నేమిచెప్పుదున్
ముదుసలిరాజదంపతులు పుణ్యసమంచితచిత్తు లొక్కనా
డది యిదియంచు దోసముల నాడగ బోరిది చిత్రమయ్యెడిన్. 104.

ఉ. వారల బాధ వాపగను వచ్చినవాదులు తప్పిపోవగా
నారమణీమణి న్వెదుకనై యిటు వచ్చితి వచ్చె నాకిటుల్
భూరమణాళిపూజ్యుఁడ! యపూర్వభవద్వచనామృతంబులన్
సారము గ్రోలఁగా మరల చయ్యన వచ్చెద రేప యేగెదన్. 105.

వ. అని విని జయవర్ధనుండు మందహాసంబున మెల్లగ నిట్లనియె. 106.

ఉ. మీఁదగు బుద్ధిజాతికిని మీఁదగు మంచికి మీఁదు శక్తికి
న్మోదము నందకుందునె? యమోఘముగా నెవఁడేని యుంచు నా
వేదన మాచరించి యిది వేసటగా దలపోయఁబోక నా
మోదము నంది మాభననమున్ మముబూతముజేయ రండనన్ 107.

క. సరియే యన నుదనుం డప్పు
డరుగంగా సాగినార లయ్యిరువు రటా
యరిగిన హేమయు నింటన్
త్వరగా ముస్తాబు నంది తత్తరపడుచున్. 198.

ఉ. ఎప్పుడు వచ్చునో రమణుఁ డెప్పుడు నేనెదురేగి కౌగిటన్
జొప్పడ జేతునో మదిని జొచ్చిన తజ్జయకౌతుకంబు నెం
పొప్పనుతింతునో ప్రిమద మొప్ప కవుంగిట గూర్చి సుద్దులన్
జెప్పుచు ముద్దు వెట్టుకొని చెచ్చెర నెన్నఁడు గారవింతునో. 109.

క. స్వారమా! తానమ! నెరవా!
సరి విషమంబుల బలికెడి షట్పల్లవియా
శరమా? పాడగ నొకరికి
సరియేమో మదను డనుట శారద యేమో. 110.

తే. గీ. అనుచు జింతించుచుండె పర్యంకశయన
ఘుగుచు నింతలోన జయుఁడె యగపడంగ

నెదుర జన నెంచి డిగ్గ నయ్యిందువదన
కెదుట ప్రత్యక్షమయ్యె నామదను డంత 111.

ఉ. చీరల గాంచి యాయతివ భీతియు సిగ్గును సంభ్రమింపగా
నోరగ లేచి నిల్వబడి యుబ్బెడి సిబ్బెపుగుబ్బదోయిపై
చీర ఘటించి కాంతు ముఖసీమను నోరగ జూచుచుండ నా
సూరిమనంబు నిప్పుసెగ సోకిన లక్కవలెన్ గరంగె నాన్. 112.

క. జయు డామదనుని బిల్చుచు
నయమున సమ్మాన మిచ్చి నారీమణితో
బ్రియసఖు డరుదెంచె నినున్
రయమున గని యేగు కాంతు రాణీవాణీ. 113.

క. కావున నో భామిని! యే
భావము మదియందు నిడక పల్కుము ప్రీతిన్
నాపుడు చిన్నతనంబున
నేవిధ మాట్లాడ నోడి యిట్లనె కడకున్. 114.

క. అన్నా! సన్నుతచర్యుని
సన్నిధి మన చిన్ననాటి చర్యల నెల్లన్
మన్నించి ప్రాసగుచ్చిన
చెన్నున సుకవంగ వలయు జెచ్చెర నిపుడున్. 115.

క. ఇంకొక కోరిక వినుమీ
పంకిలమై దనరు నీదు పతితపుబుద్ధిన్
సంకోచింపక వీడ్కొని
యింక న్ననుభగిని నెంచుము మదిలోన్. 116.

క. ఇందుల కొప్పిన యప్పుడే
పొందుగ భాషింపు మనుచు బుద్ధియు పలుకన్

సుందముగ గాంచినయపుడే
డెందమున న్బార్థివసూన జిల్పడి యంతన్. 117.

చ. మదనునకు లజ్జ గ్రుంకువడు మానస మొప్పగ సోదరీమణీ
యిదివరకే మదీయహృదయేప్సిత మెల్లను మాటిపోయె నీ
మది గల వేదన న్విడిచి మాన్యత సోదరభావ మూనుమా
యుదిత [illegible]

ఉ. నీదు సదృష్ట మెంతని గణించి నుతింతును? నీదు భర్తకు
న్నాదరి వచ్చు శక్తిగల మానిసి యీ భువినిన్ మఱెక్కడా
మోదరు పొందుపొందు రమ పోలిక నీశ్వరు నీవు జేసి కో
న్నాదట గోరి తాబడసినట్టి సతీమణి బోలె దీవునన్. 119.

వ. అని బహుభంగుల నుతించు మంత్రిపుత్రుని రాజపుత్రి ప్రహర్ష
జనితపులకలలితగాత్రియై వివిధంబుల గారవించి క్రమంబున మాతా
పితృబంధుహితపరివారంబుల వేర్వేఱ నడిగి స్వీయపవిత్రచిత్రచరి
త్రమ్ము, తదానీంతనభీతికుశలమహానందాశ్చర్యసంభ్రమావిర్భావా
దులనుం దెలిపి, స్వయంగ్రాహవరనిర్ణేతృబుద్ధివిశేషచాకచక్యంబు
లును, తదీయాద్వితీయసర్వశాస్త్రప్రవేశంబును, తదీయగానశాస్త్రా
నర్గళగళవిశేషప్రాలపల్లవ్యాదిసముల్లాసనంబులను, పొగడిపొగడి.

తే. గీ. ఈయదృష్టంబునకు నీవ హేతు వనుచు
లేకయుండిన నాకు నీరీతిభర్త
దొరకునేయంచు నేమేమొ తోయజాస్య
పలుక జయుడు మదనుతోడ బల్కె నిట్లు. 121.

తే. గీ. పొద్దుపోయెను మాయింట భోజనంబు
జేయుద మనిన నట్లె దా జేసి లేచి
పోయి పండెద రేపు నే బోయి యూగ్ర
యధ్వజునితోడ వచ్చెద నంచు జెప్పె. 122.

చ. నగము గతించె రే యమృతసాంద్రకరంబుల చాపి జాపి యీ
జగముల నెల్ల మోహమయసాగరమందున ముంచి చూచుచుఁ
ఖగతుఁడు నిండుచందురుఁడు కాంతిలుచుండెను లోక మెన్నగా
నగపడు తత్పరిస్థితుల నాత్మపరిజ్ఞ మనంబు కై వడిఁ. 123.

చ. మదనుని సాగనంపగను మానిని! యాజయవర్ధనుండునుఁ
పదవిని జేరి రానగరువంకకు నూరు గజంబు లేగి యాతని
న్వదిలమటంచు వీడ్కొలిపి వచ్చెడి త్రోవను భూసురుండు నా
మదగజయానతో ననెడి మాటల విన్నను మోద మయ్యెడిఁ. 124.

ఉ. పర్వపుచంద్రబింబమున బల్మరు నంకల నెన్నజాలు నీ
హార్వగు నెమ్మొగమ్ము గని యాత్మ విధుంతుదు డెంచి భీతిచే
నుర్వికి చేరినట్టి విధుఁడో! యిం యేమి యుపద్రవంబుకై
బర్వెనొ! చెప్పజాల చెలి! సైశమ యేగును యింటిలోనికిఁ. 125.

చ. అనియెడు ప్రాణవల్లభుని యాదరపూర్వకమైన వాక్కులఁ
విని ముదమంది హాసమును వెల్వడ "మీరు మదీయవృత్తమును
స్మనమున శంక జేయుటలు మాని, ననుం గొన నా యదృష్ట మే
మనియెద; నన్ను బోలు సకియా, రతియా, నహియా, వయామయా.

మ. మరునా డంతట నూర్మ్యయధ్వజుడు సన్మంత్రిజ్ఞులు న్మిత్రులుఁ
వర సేనానివహంబులు న్మదనుడు న్వర్తింప దోడ్తాచు దా
నరు దెంచె న్మరిపంపుగూతు గనగా నౌత్సుక్యము జేసి, యీ
సరణిం బా విని రామకాంతుడు సముత్సాహంబు పెంపారగా. 127.

కం. జయవర్ధనుడును దానును
నయమున నెదురుగను బోయి నానావిధులఁ
కయిసేసి కంకణాధిపు
ప్రియపుత్రిక జేర్చిరపుడు వేడుక మెఱయఁ. 128.

ఉ. ఊర్మిళయు కేతుమం న్నతియు నుత్తముడౌ జయు నంత గాంచి లో
శర్మము నంది కూతుగని చయ్యన కౌగిట జేర్చ బాష్పముల్
నర్మిలి జేసి కాల్వలయి నాతి దలన్ దడపంగ జొచ్చె మేల్
ఘర్మజలంబుబిందువుల గాత్రము లత్తఱి మున్గె చిత్రడిన్. 129.

మ. అల నా ముగ్వురు నాల్గైదు నిముసాల్లై విచారంబునన్
పలుకంజాలక యుండ హేమ యను "నీపాపాత్మురాలిన్ నను
తిలకింపంగను వచ్చినారె యిటు బ్రీతిం జేసి యోతండ్రి! నా
వలనన్ మీకొనగూడె దుఃఖములు జీవంబేల? ఛీఛీ" యనన్ 130.

క. అమ్మా! యిట్లనియెద వే
మమ్మా! కంటి కగపడితి వంతియ చాలున్
సమ్మోద మయ్యె వగవకు
ముమ్మాటికి నమ్ము మంచు ముదుసలు లనుచున్. 131.

వ. కూతు నాశ్వాసించి పదంపడి యితరప్రస్తావనమున నూర్మిళయు కే
తుం డిట్లనియె. 132.

చ. చిలుకయు గోరువంకయటు చిన్నెలు వన్నెలు గల్గి రూపవి
ద్యల సుసమానులై యొకరియం దొకరెంతయు బ్రేమముంచు ని
స్తులమిథునానురూపముగ మానకపుత్రికి నాథుని న్దయం
బెంచి యొసంగుమా యని విధాత ననేకవిధాల వేడితిన్. 133.

క. కూతు మునుముకన్నన్ జా
మాత ముదంబె ముద మూచు మది దోచెడి ని
[illegible]తద్విషయము లిప్పుడు
చేతము సంతృప్తినంద చిగురొత్తె దగన్. 154.

వ. నిన్నటిదినంబున మనసుండు నా చెంత కరుదెంచి మీచరిత్రంబు
లెల్ల జెప్పుచు. 135

ఉ. నీదు నదృష్ట మెంతయుచు నేకొనియాడెద నంచు శీర్షికన్
పాడుకొనంగ జేసి జయవర్ధను సంగతి పాండితీమహం
బాదట రూపసంపదయు నత్యధికంబు నుతించి చెల్వ నా
ఢాదిగ నామనంబు ప్రియదాంబుధి దేలుచు నోలలాడెడిన్. 136.

క. తనుజాతయైన గానీ
తనుజుండే యైన గాని దానొక్కటె యే
దన రెడు జయవర్ధన! గా
వున నారాజ్యభర మీకు భుజముల జేరెన్. 137.

ఉ. కావున నీవు నీసతియు గంకణరాజ్యము జేరి భూమిభృ
ద్భావము నంది మిన్ననయి పార్థివసత్తముడంచు బిడ్డల
న్భావముతో బ్రజావళిని పాలనజేయు దటంచు మంచి ప
రాసహిలం జరింపు; ముది నైతిని భారము తగ్గజేయుమా. 138.

క. కన్నుల సాఫల్యము గన
బున్నాగ! మిముల గనుచును పుడమిని నెదియో
పున్నెం బంచును జేయుచు
పన్నుగ భవదీయగర్భఫలముల గాంతున్. 139.

వ. అనిన విని జయవర్ధనుండు రామకాంతుని దిక్కు మొగంబైన నాతండును సంతుష్టాంతరంగుండయ్యెను, విషాదాసాదితవదనంబు దేటపఱచి యిట్లనియె. 140.

సీ. బహువిధంబుల బుణ్యపరమార్థముల ప్రాప్తి
సచివచంద్రుని కటాక్షంబువలన
దుర్భరదుర్నీతి దొలగింపబడె నన్ను
సచివచంద్రుని సమాశ్రయమువలన

నిబిడదుర్గంబులు నిర్మింపబడె నన్న
సచివచంద్రుని చేతిచలువవలన
శౌర్యధైర్యోపేతసైన్యంబు సమకూరె
సచివచంద్రుని సుధీశక్తివలన.

తే. గీ ఇతరపృథ్వీశులు న్దల లెత్తలేర
టన్నచో మంత్రిధీవైభవాగ్నివలన
యిట్టి సచివోత్తముని వీడు టెట్టులయ్యె!
యనుచు రెంజుని మేషము లాగి మరల. 141.

చ. జననము గాంచె బ్రాహ్మణసుజాతికి జెంది తదీయధర్మము
లృనసనము చేసె రూపమున మన్మథు ధిక్కృతి జేసి సర్వశా
స్త్రనయవిశారదుం డనుచు సత్కృతి గాంచియు గర్వ మేమియు
న్గనఁడు మహాభ్రాంతు డితనికి దెల్పెడివార లుండిరే. 142.

వ. అని పల్కి మరల విషాదాచ్ఛాదితచిత్తుండు వలె 143.

ఉ. రెంజుని మేషము ల్వాగుచు కీలని మాటల నాడకుండ పో
నిం డిది యొక్క మంచిపనియే యగు నార్మయకేతువంటి భూ
మండలనేత కల్లుడయి మమ్ముల విస్మరియింపకుండగా
నుండి ప్రజావళిం బ్రజ లోకో! యన నేలుచునుండ గోరెదన్. 144.

వ. ఇట్లు తీ[illegible]కాంతులై మాటలాడుచున్నతఱి జయవర్ధనుని పరిణయవృత్తాంతంబు న్విని యా పురప్రజ లాబాలగోపాలముగ విచ్చేసిరి. 145.

సీ. నేతాళిల దడివెట్టి నేర్పున మునుముందు
మనుజాధిపుని దిట్ట మానువారు
జయవర్ధనుని ప్రశంస నొనర్చుటకు ముందు
నవనీందుని దూషింపనట్టివారు

వనితలు పడబోవు వనటలం జేర్కొని
భూమియందుఁ దిట్టని బుద్ధియుతులు
పార్వమంత్రిని దిట్టి పూర్తి గావించి యీ
విభుని దిట్టట మాని విడచువారు

తే. గీ ఆ జనంబున ముచ్చట్లైన లేదు
మీరు వెడలిన మాబాధ లారయంగ
నెవరు దిక్కయ్య చెప్పు మాకింక ననుచు
జయుని వలదని బతిమాల సాగి రంత. 146.

వ. అట్టి యాప్రజల జయవర్ధనం డుచితకీర్తిని యూరడించి సమాధాన
పఱచి పంపివైచి సుఖునా పునయంబున. 147

చ. కతిపయవర్గము ల్గొలువ కంకణపట్టణమేగి దానికి
పతి యయి విష్ణువర్ధనుని వార్తనుబంపియు నందలంబుపై
పితరుల దెచ్చి పూజ నెఱవేర్చుచు వారికి నిత్యమందు! స
న్మతి యయి దానధర్మముల మానక మాన్యుడు జేయుచెప్పుడున్ 149

చ. సతియును దాను సౌఖ్యమయసాగరమందున నోలలాడుచున్
కుతుకము మీర మన్మథుని కోరిక లీరిక లెత్తజేయుచున్
సుతులను గాంచి వారివలె సుప్రజ నేలుచు దోడిరాజులం
జతిఘనుడంచు బేరుగని హాయిగ వర్ధిలె వర్ధనుండు దా. 149.

తృ తీ యా శ్వా స ము,

స ర్వ ము ను సం పూ ర్ణ ము.